# నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | సోమవారం | 03-03-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక: 17 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## వాళ్లిద్దరికీ బుద్ధి లేదు...

ప్రముఖ సినీ నటుడు పోసాని కృష్ణ మురళిని ఇటీవల రాయచోటి పోలీసులు అరెస్ట్ చేయడం తెలిసిందే. చంద్రబాబు, లోకేశ్, పవన్ కల్యాణ్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం, సినీ పరిశ్రమలో వర్గ భేదాలు సృష్టించడం వంటి అనేక ఆరోపణలు ఆయనపై ఉన్నాయి. ఏపీలో పోసానిపై దాదాపు 11 కేసుల వరకు నమోదయ్యాయి. ఈ నేపథ్యంలో, ఆయన అరెస్ట్ పై వైసీపీ మహిళా నేత లక్ష్మీపార్వతి స్పందించారు.

## నేటి నుంచే రంజాన్ మాసం...

నేటి నుంచి రంజాన్ మాసం కొనసాగుతున్న నేపథ్యంలో... ఇజ్రాయెల్, హమాస్ మిలిటెంట్ గ్రూప్ మధ్య తాజాగా మరో ఒప్పందం కుదిరింది. గాజాలో కాల్పుల విరమణ ఒప్పందం పొడిగింపునకు ఇజ్రాయెల్, హమాస్ పరస్పరం అంగీకరించాయి. గాజాలో కాల్పుల విరమణకు సంబంధించి ఇజ్రాయెల్-హమాస్ మధ్య కుదిరిన తొలి దశ ఒప్పందం మార్చి 1వ తేదీతో ముగిసింది.



## అలహాబాద్ హైకోర్టు తీర్పును తప్పుబట్టిన సుప్రీంకోర్టు

- దిగువ కోర్టుల తీరుపై మరోసారి అసంతృప్తి వ్యక్తం చేసిన సుప్రీంకోర్టు
- ఒక వ్యక్తి విడుదలైన తర్వాత బెయిల్ దరఖాస్తుకు విలువ ఉండదు
- న్యాయస్థానాలు పరిధులు దాటుతున్నాయంటూ కీలక వ్యాఖ్య

న్యూఢీల్లీ,మార్చి2,(నిజం చెపుతాం) హైకోర్టుల తీరుపై సర్వోన్నత న్యాయస్థానం మరోసారి అసహనం వ్యక్తం చేసింది. తాము ఎన్నిసార్లు చెబుతున్నా, కోర్టులు అధికార పరిధిని దాటుతున్నాయని, ఇది సరైన విధానం కాదని సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఒక కేసులో నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో రూ.5 లక్షలు పరిహారం చెల్లించాలని అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులపై సుప్రీంకోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. ఈ కేసులో ప్రతివాదిని జిల్లా కోర్టు విడుదల చేసిన తర్వాత ఆ విషయం తెలిసి కూడా హైకోర్టు అతని పెండింగ్ బెయిల్ దరఖాస్తుపై విచారణ జరిపిందని, ఒకసారి వ్యక్తి విడుదలైన తర్వాత బెయిల్ దరఖాస్తుకు విలువ లేదని పేర్కొంది. దాన్ని కొట్టివేయాలని, కోర్టు జోక్యం చేసుకొని అందులో తప్పొప్పులను పరిశీలించి ఉత్తర్వులు జారీ చేయకూడదని జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ మన్మోహన్ ధర్మాసనం పేర్కొంది.





## వనపర్తి సాక్షిగా నేడు 1000 కోట్ల రుణాలు

# ఆడబిడ్డలకు ఇచ్చాం

## హాజరైన సీఎం రేవంత్ రెడ్డి

వనపర్తిలో నేడు ప్రజా పాలన-ప్రగతి బాట బహిరంగ సభకు సీఎం రేవంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన కేంద్రమంత్రి కిషన్ రెడ్డిపై ధ్వజమెత్తారు. ప్రధాని మోదీ తెలంగాణకు ఏదో ఒకటి చేయాలని కోరుకుంటున్నా, కిషన్ రెడ్డి సైంధవుడిలా అడ్డుకుంటున్నారని ఆరోపించారు.

- 200 యూనిట్లు ఉచిత విద్యుత్ ఇస్తున్నాం
- 150 కోట్ల మంది ఆడబిడ్డలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం
- 4.50 లక్షల ఇందిరమ్మ ఇల్లు
- రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్
- ఏదో ఒకటి చేయాలని మోదీ అనుకున్నా... కిషన్ రెడ్డి అడ్డుకుంటున్నారు
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డిపై విమర్శనాస్త్రాలు
- సీఎం రేవంత్ రెడ్డి

➤ మిగతా 2వ పేజిలో..

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో 02 (నిజం చెపుతాం) వనపర్తి బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... వనపర్తి తో నాకు అనుబంధం ఉంది.. వనపర్తి నాకు చదువుతో పాటు సంస్కారాన్ని ఇచ్చింది.. వనపర్తి నుంచి సర్వం నేను నేర్చుకున్న.. రాజకీయాల్లో నేను రాణించడం లో వనపర్తి పాత్ర ఉంది..వనపర్తి ప్రాంతంలో ఎన్నటికి తెగిపోని బంధం నాది.. వనపర్తి ఆత్మ గౌరవాన్ని నిలబెట్టే విధంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా.. తెలంగాణ రాష్ట్రంలో వనపర్తికి ప్రత్యేక గుర్తింపు ఉంది...ఐదేళ్ల క్రితం వనపర్తి లో గెలిచిన ఎమ్మెల్యే రాజకీయాలను కలుషితం చేశారు..వనపర్తి లో అనేక విద్యాసంస్థలకు కాంగ్రెస్ ప్రభుత్వాలే పునాది వేశాయి..వనపర్తిలో నేను నేర్చుకున్న రాజకీయ చైతన్యం తోనే తెలంగాణ ముఖ్యమంత్రి గా మీ ముందు నిలబడ్డ..25 లక్షల 50 వేల రైతులకు 22 వేల కోట్ల రుణమాఫీ జరిగిందా లేదా గుండెలపై చేయి వేసుకొని చెప్పాలి..బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటై ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నాయి..మా ప్రభుత్వం ఏర్పడగానే 7625 కోట్ల రూపాయల రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో వేశాం..రాష్ట్రంలో విద్యుత్ వినియోగం 16 వేల మెగావాట్ల కు పైగా పెరిగినా ఎక్కడా విద్యుత్ కోతలు లేకుండా చూస్తున్నాం..రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తున్నాం.. మహిళలకు 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ ఇస్తున్నాం.. యాభై లక్షల పేద కుటుంబాలకు 200 యూనిట్లు లోపు ఉచిత విద్యుత్ ఇస్తున్నాం..యాభై లక్షల కుటుంబాలకు 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఇస్తున్నాం..బీఆర్ఎస్ ,బీజేపీ వాళ్లకి ఆడబిడ్డలు చలాకీ కాల్చి వాత పెట్టాలి..బీఆర్ఎస్, బీజేపీ వాళ్ల కు ఆడబిడ్డ లు గుణపాఠం చెప్పాలి..150 కోట్ల మంది ఆడబిడ్డలు ఆర్టీసీ లో ఉచిత ప్రయాణం చేశారు..దాని కోసం 4500 కోట్ల రూపాయలు చెల్లించాం..స్వయం సహాయక సంఘాలను కేసీఆర్ ప్రభుత్వం నిర్వీర్యం చేసింది.. సున్నా వడ్డీ, పావలా వడ్డీ రుణాలు ఇవ్వలేదు..వనపర్తి సాక్షి గా నేడు 1000 కోట్ల రూపాయల రుణాలను ఆడబిడ్డలకు ఇచ్చాం...రాష్ట్రంలో 65 లక్షల స్వయం సహాయక సంఘాల మహిళలను కోటీశ్వరులను చేయాలని ప్రయత్నిస్తుంటే బీఆర్ఎస్, బీజేపీ అడ్డుకుంటున్నాయి..స్వయం సహాయక సంఘాలను ఆదుకునే బాధ్యత నాదే..హైటెక్ సిటీ శిల్పారామం పక్కనే స్వయం సహాయక మహిళల కోసం 150 స్టాల్స్ ఏర్పాటు చేశాం..

## పీలో ప్రతి నియోజకవర్గంలో ఒక మోడల్ స్కూల్



- లీప్ అమలుపై మంత్రి నారా లోకేశ్ సమీక్ష
- గవర్నర్ నేతృత్వంలో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్లతో త్వరలో సమావేశం
- ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్, జీఓ 117కు ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై రేపు శాసనసభ్యులతో వర్క్ షాపు

2

అమరావతి,మార్చి2,(నిజం చెపుతాం) దేశంలోనే అత్యుత్తమ ప్రమాణాలతో రాష్ట్రంలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఒక మోడల్ స్కూల్ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అధికారులను ఆదేశించారు. ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్‌లో భాగంగా లెర్నింగ్ ఎక్సలెన్స్ ఇన్ ఆంధ్రప్రదేశ్ (లీప్) ప్రోగ్రామ్ అమలుకు చేపట్టాల్సిన చర్యలు, ప్రణాళికలపై పాఠశాల విద్య, ఇంటర్మీడియట్, ఉన్నత విద్య శాఖ అధికారులతో నిన్న ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు.

## కుంభమేళాలో సేవలందించిన పోలీసులకు స్పెషల్ బోనస్, స్పెషల్ లీవ్

- జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26 వరకు కుంభమేళా
- 45 రోజుల పాటు సాగిన ప్రపంచంలోనే అతి పెద్ద ఆధ్యాత్మిక సమ్మేళనం
- కుంభమేళాలో సేవలు అందించిన 75 వేల మంది పోలీసులు
- ఒక్కొక్కరికి రూ.10 వేల బోనస్, 7 రోజుల ప్రత్యేక సెలవులు ప్రకటించిన యోగి సర్కారు
- ప్రతి పోలీసులకు మహా కుంభ్ సేవా పతకం అందించాలని నిర్ణయం





## తిరుమల కొండపై వసతి గదుల కేటాయింపులో కొత్త రూల్

- ఇకపై దర్శన టికెట్ ఉంటేనే వీఐపీలకు గదుల కేటాయింపు
- దళారీ వ్యవస్థకు చెక్ పెట్టేలా టీటీడీ నిర్ణయం
- ఈ విధానం మెరుగైన ఫలితాలు ఇస్తోందన్న బోర్డు వర్గాలు

2

తిరుమల,మార్చి2,(నిజం చెపుతాం) తిరుమల కొండపై వీఐపీలకు వసతి గదుల కేటాయింపు విధానంలో టీటీడీ కొత్త రూల్ తీసుకువచ్చింది. ఇకపై వీఐపీలు దర్శన టికెట్ తీసుకుని వస్తేనే వారికి తిరుమలలో వసతి గదులు కేటాయించనున్నారు. టీటీడీ ఈ నిర్ణయం తీసుకోవడానికి గట్టి కారణమే ఉంది. తిరుమల కొండపైకి వచ్చే యాత్రికులకు వసతి కల్పించేందుకు టీటీడీ 7,500 గదులను అందుబాటులో ఉంచింది. వీటిలో 3,500 గదులను సామాన్య భక్తులకు కేటాయిస్తారు.అడ్వాన్స్ బుకింగ్ కింద 1,580 గదులు, టీటీడీకి విరాళాలు ఇచ్చే భక్తులకోసం 400 గదులు

## రెండు తెలుగు రాష్ట్రాల కోసం పనిచేయాలి

- హైదరాబాద్ కవాడిగూడలో కిషన్ రెడ్డితో కలిసి కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు ప్రెస్ మీట్
- వరంగల్ ఎయిర్ పోర్టు క్లియరెన్స్ తన హయాంలో జరగడం సంతోషదాయకమని వివరణ
- ఒకప్పుడు వరంగల్ ఎయిర్ పోర్టు ఆసియాలోనే అతి పెద్దదని స్పష్టీకరణ


2



## ఎస్ఎల్బీసీ టన్నెల్ వద్ద కొనసాగుతున్న సహాయక చర్యలు

- ఫిబ్రవరి 22న ఎస్ఎల్బీసీ టన్నెల్ వద్ద ప్రమాదం
- టన్నెల్ పైకప్పు కూలిపోవడంతో చిక్కుకుపోయిన 8 మంది
- ఇవాళ నాలుగు మృతదేహాలు వెలికితీసే అవకాశం!

2



## రంజాన్ కోసం ఇష్టం వచ్చినట్లుగా టెన్త్ పరీక్షల టైమ్ టేబుల్ మారుస్తారా

- టెన్త్ ప్రీ ఫైనల్ పరీక్షలను మధ్యాహ్నం 12.15 నుంచి 3.15 గంటల వరకూ నిర్వహించాలని నిర్ణయం
- పరీక్షా టైంటేబుల్ మార్చాలని డిమాండ్
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్



హైదరాబాద్,మార్చి2,(నిజం చెపుతాం) ఒక వర్గం కోసం పదో తరగతి పరీక్షల టైమ్ టేబుల్ మారుస్తారా అంటూ బీజేపీ నేత, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ విమర్శించారు. రంజాన్ పర్వదినాలను పురస్కరించుకుని ఈ నెల 6 నుంచి నిర్వహించే పదవ తరగతి ప్రీ ఫైనల్ పరీక్షలను మధ్యాహ్నం 12.15 నుంచి 3.15 గంటల వరకూ నిర్వహించాలని తెలంగాణలో రేవంత్ సర్కార్ నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే.రంజాన్ కోసం ఇష్టమొచ్చినట్లుగా పదో తరగతి పరీక్షల టైమ్ టేబుల్ మారుస్తారా అని ప్రభుత్వాన్ని నిలదీశారు. ఒక వర్గం వారి కోసం మరో వర్గం వారిని ఇబ్బందికి గురి చేయడం ఏమిటని ప్రశ్నించారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సమంజసం కాదని అన్నారు. ఈ సమయంలో విద్యార్థులు, అధ్యాపకులు సహా ప్రతి ఒక్కరూ భోజనం చేస్తారని, అదే సమయానికి పరీక్షలు నిర్వహించి విద్యార్థులను ఇబ్బందులకు గురి చేయడం సరికాదని పేర్కొన్నారు.రంజాన్ సందర్భంగా ముస్లింలకు సాయంత్రం 4 గంటల తర్వాత విధులనుంచి ప్రభుత్వం మినహాయింపు ఇచ్చిందని అన్నారు. పాఠశాలల వేళలు సైతం ఉదయం 9.15 గంటలకు ప్రారంభమై సాయంత్రం 4.15 గంటలకు ముగుస్తాయని తెలిపారు. అయినప్పటికీ మళ్లీ రంజాన్ పేరుతో వేళాపాళా లేకుండా పరీక్షలు నిర్వహించి విద్యార్థులను ఇబ్బందులకు గురి చేయడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు.కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టిలో ఇదేనా సమానత్వమంటే అని ప్రశ్నించారు.తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన సర్క్యులర్‌ను ఉపసంహరించుకోవాలి.

## ఏపీలో ప్రతి నియోజకవర్గంలో ఒక మోడల్ స్కూల్

**మొదటిపేజీ తరువాయి..**

ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్, జీవో 117కు ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై ఈ నెల 3వ తేదీన శాసనసభ్యులతో వర్క్ షాప్ నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఉన్నత విద్యలో మార్పులు, ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్స్ మెరుగుదల తదితర అంశాలపై చర్చించేందుకు గవర్నర్ నేతృత్వంలో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్లతో త్వరలో సమావేశం ఏర్పాటు చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. పీజీ ఫీజు రీఎంబర్స్‌మెంట్ పునరుద్ధరణకు చర్యలు చేపట్టాలని చెప్పారు. అమరావతిలో ఏఐ వర్సిటీ, స్పోర్ట్స్ వర్సిటీ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో పాఠశాల విద్య కార్యదర్శి కోన శశిధర్, డైరెక్టర్ విజయరామరాజు, ఇంటర్మీడియట్ విద్య డైరెక్టర్ కృతికా శుక్లా, సమగ్ర శిక్ష ప్రాజెక్టు డైరెక్టర్ బి.శ్రీనివాసరావు, ఉన్నత విద్యామండలి చైర్మన్ కె.మధుమూర్తి, కాలేజి ఎడ్యుకేషన్ డైరెక్టర్ నారాయణ భరత్ గుప్తా, స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఎండీ గణేష్ కుమార్, కేపీఎంజీ ప్రతినిధులు నారాయణన్ రామస్వామి, సౌమ్య వేలాయుధం, వి.మాధవన్ తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల కొండపై వసతి గదుల కేటాయింపులో కొత్త రూల్...

**మొదటిపేజీ తరువాయి..**

గదులను కరెంట్ బుకింగ్ విధానంలో వీఐపీల కోసం కేటాయిస్తున్నారు.అయితే, వీఐపీలకు కేటాయించే ఈ గదులను దళారీలు ఆధార్ కార్డుల ద్వారా పొంది, వారి అధీనంలో ఉంచుకునేవారు. ఈ గదులను రెండ్రోజుల పాటు ఉపయోగించుకునే వీలుండడంతో... రోజుకు ఒక భక్తుడికి చొప్పున, లేకపోతే ఇద్దరు ముగ్గురు భక్తులకు కలిపి ఈ గదులను అద్దెకు ఇస్తూ దళారీలు పెద్ద ఎత్తున వసూళ్లకు పాల్పడుతున్నారు. దాంతో దళారీ వ్యవస్థకు చెక్ పెట్టేందుకు టీటీడీ తాజా నిబంధన తీసుకువచ్చింది. ఇకపై దర్శన టికెట్ ఉన్న వీఐపీ వస్తేనే ఈ గదులు కేటాయిస్తారు. పద్మావతి విచారణ కేంద్రం, ఎంబీసీ, టీబీ కౌంటర్లలో ఆధార్ కార్డు, దర్శన టికెట్ ను చూపించి వీఐపీలు ఈ గదులు పొందాల్సి ఉంటుంది. ఈ విధానం ఎంతో మెరుగైన ఫలితాలు ఇస్తోందని టీటీడీ వర్గాలు చెబుతున్నాయి.

## ఎస్ఎల్బీసీ టన్నెల్ వద్ద 9వ రోజు కొనసాగుతున్న సహాయక చర్యలు

**మొదటిపేజీ తరువాయి..**

ఎస్ఎల్బీసీ టన్నెల్ వద్ద ఫిబ్రవరి 22న జరిగిన ప్రమాదంలో ఎనిమిది మంది గల్లంతవడం తెలిసిందే. వారు బతికుండే అవకాశాలు పూర్తిగా అడుగంటిపోయాయి. మృతదేహాల వెలికితీతకు సహాయక చర్యలు కొనసాగించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇవాళ 9వ రోజు కూడా సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, ఆర్మీ, నేవీ, ర్యాట్ హోల్ మైనర్స్, పోలీసులు, హైడ్రా టీమ్, సింగరేణి బృందం, పలు ప్రైవేటు కన్ స్ట్రక్షన్ కంపెనీల బృందాలు తవ్వకాలు ముమ్మరం చేశాయి. కాగా, ఇవాళ నాలుగు మృతదేహాలు వెలికితీసే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు అంచనా వేస్తున్నాయి. నిరంతరంగా నీటి ఊట వస్తుండడంతో తవ్వకాలకు అడ్డంకిగా మారుతోంది. పూడికను, కత్తిరించిన టన్నెల్ బోరింగ్ మెషీన్ భాగాలను బయటికి తరలించడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. కన్వేయర్ బెల్ట్ ఇప్పటికీ అందుబాటులోకి రాకపోవడంతో సహాయక చర్యల్లో ఆశించిన వేగం కనిపించడంలేదు! కాగా, సహాయక బృందాలు షిఫ్టుకు 120 మంది చొప్పున 3 షిఫ్టుల్లో పనిచేస్తున్నాయి. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, హైడ్రా, సింగరేణి బృందాలు పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నాయి. సహాయక చర్యల్లో మొత్తం 18 ఏజెన్సీలు, 700 మంది సిబ్బంది పనిచేస్తున్నారు.

## భాజరంగ్ యూత్ ఆధ్వర్యంలో విజేతలకు బహుమతుల ప్రధానోత్సవం




ఆలేరు మార్చ్ 2 (నిజం చెపుతాం) భజరంగ్ యూత్ వారి ఆధ్వర్యంలో గత వారం నిర్వహించిన టాలెంట్ టెస్ట్,చెస్ మరియు క్యారమ్ విజేతలకు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక ఎస్.ఆర్ కళాశాలలో బహుమతుల ప్రదానోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథి గా ఆలేరు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎంఏ.ఎజాజ్,ఆలేరు హెడ్ కానిస్టేబుల్ సత్యనారాయణ,ఎస్ ఆర్ కాలేజ్ ప్రిన్సిపల్ కమటం రమేష్ లు పాల్గొన్నారు. ఈ టాలెంట్ టెస్ట్ లో ప్రథమ బహుమతి ఎం.అక్షిత ఏకశిల హై స్కూల్,ద్వితీయ బహుమతి వగ్గు సుశాంత్ ప్రగతి హై స్కూల్,తృతీయ బహుమతి ఏ.ఆర్యన్ ఏకశిల హై స్కూల్ మరియు ఇతర క్రీడలలో విజేతలకు బహుమతులు అందజేయడం జరిగింది.

## వనపర్తి సాక్షిగా నేడు 1000 కోట్ల రుణాలు ఆడబిడ్డలకు ఇచ్చాం





**మొదటిపేజీ తరువాయి..**



ప్రపంచ దిగ్గజ ఐటీ సంస్థల పక్కనే మహిళా సంఘాలకు మూడున్నర ఎకరాల స్థలం ఇస్తారని ఎప్పుడైనా ఊహించారా..? అదానీ, అంబానీ లే కాదు స్వయం సహాయక మహిళలు కూడా సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేసేలా ప్రోత్సహిస్తున్నాం..1000 బస్సులను స్వయం సహాయక మహిళలతో కొనుగోలు చేయించి ఆర్టీసీ కి అద్దెకు ఇచ్చేలా చేశాం..ప్రభుత్వ పాఠశాల్లో చదువుకునే విద్యార్థిని విద్యార్థులకు బట్టలు కుట్టే పనిని స్వయం సహాయక మహిళలకు కల్పించాం..ప్రభుత్వ పాఠశాలను నిర్వహించే బాధ్యత ను స్వయం సహాయక సంఘాలకు మహిళలకు ఇచ్చాం...రాష్ట్రంలో 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్ల ను మహిళల పేరుతో ఇస్తున్నాం..తెలంగాణ ఉద్యమంలో నిరుద్యోగులు క్రియాశీలకంగా పనిచేశారు..10 యేళ్లలో కేసీఆర్ నిరుద్యోగ యువతకు ఒక్క ఉద్యోగం ఇవ్వలేదు కాని ఆయన కుటుంబంలో అందరికీ ఉద్యోగాలు వచ్చాయి..ఇందిరమ్మ రాజ్యం లో మొదటి ఏడాదిలోనే 55,163 ఉద్యోగాలు ఇచ్చాం..ప్రభుత్వం వచ్చిన యేడాదిలో 55 వేల ఉద్యోగాలు ఇవ్వడం దేశ చరిత్రలో ఇదే మొదటి సారి..22 వేల టీచర్లకు ప్రమోషన్లు, 35 వేల టీచర్లకు బదిలీలు చేసి వారి సమస్యలు పరిష్కరించాం..పదేళ్ల పాటు కేసీఆర్ ఫామ్ హౌస్ లో పడుకుని ప్రజల గురించి ఆలోచించలేదు..పదేళ్లలో ప్రాజెక్టులు కడితే మా పాలమూరు ప్రజలు ఎందుకు వలస పోతున్నారు.. వలసలు పోతున్న పాలమూరు ప్రజల గురించి కేసీఆర్ ఏనాడైనా ఆలోచన చేశారా..? పదేళ్లలో పాలమూరును ఎందుకు పూర్తి చేయలేదు.. బీమా,కల్వకుర్తి, నెట్టంపాడు ఎందుకు పూర్తి చేయలేదు..? .ఆర్డీఎస్ ఎందుకు ఎండిపోయింది..?ఎస్ ఎల్ బీసీ పదేళ్ల పాటు పడాగ పెట్టడం తో కుప్పకూలిపోయింది.. ఈ పాపం కేసీఆర్ ది కాదా..? ఆంధ్రావాళ్లు రాయలసీమకు నీళ్లు తరలించుకుపోతుంటే గుడ్లప్పగించి కుంటు కేసీఆర్ చూడలేదా..? ప్రగతి భవన్ కు జగన్ ను పిలిచి పంచభక్ష పరమాన్నం పెట్టి రాయలసీమ ఎత్తిపోతలకు పునాది రాయి వేసింది కేసీఆర్ కాదా..? రోజమ్మ ఇంటికి పోయి రొయ్యల పులుసు తిని రాయలసీమ రతనాల సీమ చేస్తానని కేసీఆర్ అనలేదా..?.మహబూబ్ నగర్ ప్రజలు నిన్ను గుండెల్లో పెట్టుకొని ఎంపీ గా గెలిపించుకుంటే కేసీఆర్ ఏం చేశావు..?పాలమూరు ద్రోహి కేసీఆర్.. కృష్ణా జలాలు ఆంధ్రా తరలించుకు పోతున్నారంటే దానికి కారణం కేసీఆర్ దుర్మార్గం వల్లనే ...కృష్ణా జలాల కేటాయింపులో తెలంగాణ కు అన్యాయం జరిగేలా సంతకం పెట్టిన దుర్మార్గుడు కేసీఆర్.. ఆ సంతకమే తెలంగాణకు యమపాశంగా మారింది.. పాలమూరు రుణం తీర్చుకోవడానికి తెలంగాణ ముఖ్యమంత్రి అయ్యాను.. పాలమూరు ను పడాగ పెట్టింది కేసీఆరే.. నమ్మినందుకు నట్టేట ముంచాడు..ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో వివిధ అభివృద్ధి పనులకు ఏర్పాటు చేసిన శిలాఫలకాలకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి శంకుస్థాపనలు చేశారు.పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కేంద్రం మరియు మండలములలో రూ. 40 కోట్లతో బీటీ రోడ్ల నిర్మాణ పనులకు, నూతన ప్రభుత్వ ఆసుపత్రి భవన నిర్మాణానికి రూ. 510 కోట్లు, నూతన ఐటీ టవర్ భవన నిర్మాణానికి 22 కోట్లు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన నిర్మాణాలకు రూ. 47.50 కోట్లు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికి రూ.200 కోట్లు, 30 పడకల ఆస్పత్రి భావనము (పెబ్బేర్) నిర్మాణపు పనులకు రూ. 11.20 కోట్లు, శ్రీరంగాపూర్ ఆలయానికి పర్యాటకంగా అభివృద్ధి పరిచేందుకు 1.5 కోట్లు, రూ. 35 కోట్ల వ్యయంతో సి.ఆర్.ఆర్. రోడ్ల పనులు, వనపర్తి నియోజకవర్గంలో గిరిజన ఆవాసాల అభివృద్ధి పనులకు రూ. 12.60 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టనున్న పనులకు ముఖ్య మంత్రి శంకుస్థాపనలు చేశారు. దీనితోపాటు కాసిం నగర్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం సమగ్ర సర్వే పనులకు కూడా శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు మల్లు రవి, జిల్లా ఇన్చార్జి మరియు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, ఎక్సైజ్ మరియు పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, వనపర్తి శాసన సభ్యులు తుడి మేఘారెడ్డి, రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ జిల్లెల చిన్నారెడ్డి, చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి, వివిధ శాఖల రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తదితరులు పాల్గొన్నారు.

## కుంభమేళాలో సేవలందించిన పోలీసులకు స్పెషల్ బోనస్, స్పెషల్ లీవ్..

**మొదటిపేజీ తరువాయి..**

144 సంవత్సరాలకు ఒక్కసారి వచ్చే మహా కుంభమేళా ఈ ఏడాది జయప్రదంగా ముగిసింది. ఉత్తరప్రదేశ్ ప్రభుత్వ కార్యనిర్వహణశక్తికి సవాల్ గా నిలిచిన ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక కార్యక్రమం... కొన్ని ఘటనల మినహా ప్రశాంతంగా ముగిసింది. జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26 వరకు 45 రోజుల పాటు అవిశ్రాంతంగా సాగిన కుంభమేళా క్రతువులో 62 కోట్ల మందికి పైగా భక్తులు పాలుపంచుకున్నారు. ప్రయాగరాజ్ వద్ద త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించి తరించిపోయారు. ఇక, కుంభమేళా ఇంత దిగ్విజయంగా జరిగిందంటే అందులో పోలీసుల పాత్ర ఎనలేనిది. రేయింబవళ్లు విధులు నిర్వహిస్తూ, నిత్యం తరలివచ్చే కోట్లాది మంది భక్తులను నియంత్రిస్తూ వారు అందించిన సేవల గురించి ఎంత చెప్పినా తక్కువే. అందుకే ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం పోలీసుల సేవలకు తగిన గుర్తింపు ఇచ్చింది. మహా కుంభమేళాలో సేవలు అందించిన 75 వేల మంది పోలీసులకు రూ.10 వేల చొప్పున స్పెషల్ బోనస్ ప్రకటించింది. అంతేకాదు, వారికి 7 రోజుల స్పెషల్ లీవ్ కూడా మంజూరు చేసింది. వారికి మహా కుంభ్ సేవా పతకం కూడా అందించనుంది. యూపీ గవర్నమెంట్ ప్రకటనతో పోలీసులు ఆనందోత్సాహలకు లోనయ్యారు. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కు కృతజ్ఞతలు తెలుపుతూ పోలీసులు ఓ కవితను కూడా చదివి వినిపించారు. దీనికి సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది.

## రెండు తెలుగు రాష్ట్రాల కోసం పనిచేయాలి...

**మొదటిపేజీ తరువాయి..**

కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు నేడు హైదరాబాద్ లోని కవాడిగూడలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ మీడియా సమావేశంలో మరో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ... తాను కేంద్ర మంత్రి అయ్యాక చంద్రబాబు ఓ సూచన చేశారని... నువ్వు కేవలం ఆంధ్రప్రదేశ్ కోసం మాత్రమే పనిచేయకుండా, రెండు తెలుగు రాష్ట్రాల అభివృద్ధి కోసం పనిచేయాలి అని గైడెన్స్ ఇచ్చారని వెల్లడించారు. ఏపీ విమానయాన రంగం అభివృద్ధికి ఎంత కృషి చేస్తావో, తెలంగాణ విమానయాన రంగం అభివృద్ధి కోసం కూడా అంతే పాటుపడాలి అని చెప్పారు అని వివరించారు.కేంద్రమంత్రిగా ఎంతో అనుభవం ఉన్న కిషన్ రెడ్డి కూడా తనకు మార్గదర్శిగా నిలిచారని, పెద్దల అనుభవాన్ని ఆసరాగా చేసుకుని తాను ముందుకు పోతున్నానని రామ్మోహన్ నాయుడు తెలిపారు. తాజాగా, వరంగల్ ఎయిర్ పోర్టుకు తన హయాంలోనే క్లియరెన్స్ రావడం సంతోషదాయకం అని పేర్కొన్నారు. వరంగల్ ఎయిర్ పోర్టు గతంలో ఆసియాలోనే అతి పెద్ద విమానాశ్రయంగా ఉండేదని అన్నారు. 1981 వరకు వరంగల్ ఎయిర్ పోర్టులో ఏదో ఒక కార్యకలాపం జరుగుతూనే ఉండేదని రామ్మోహన్ నాయుడు వెల్లడించారు. నరేంద్ర మోదీ ప్రధానమంత్రి అయ్యాక దేశ విమానయాన రంగంలో ఓ విప్లవం మొదలైందని అన్నారు. గత పదేళ్లలో దేశంలో విమానాశ్రయాల సంఖ్య 79 నుంచి 150కి పెరిగిందని చెప్పారు. చిన్న నగరాల్లోనూ విమానాశ్రయాలు ఏర్పాటు చేశామని, ఇవాళ వరంగల్ మామునూరు ఎయిర్ పోర్టు క్లియరెన్స్ శుభవార్తను మీతో పంచుకోవడం సంతోషదాయకమని రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. మామునూరు విమానాశ్రయం క్లియరెన్స్ ఇక్కడి ప్రజల చిరకాల వాంఛ అని తెలిపారు. వరంగల్ వంటి పెద్ద నగరంలో ఎయిర్ పోర్టు విషయంలో గతంలో అడుగులు ముందుకు పడలేదని, ఇప్పుడది నెరవేరిందని అన్నారు.

## చౌటుప్పల్ మోటార్స్ అండ్ సర్వీసింగ్ సెంటర్ ను ప్రారంభించిన మునుగోడు ఎమ్మెల్యే

**- కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**



చౌటుప్పల్ మార్చి2 (నిజం చెపుతాం):చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రం వలిగొండ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన చౌటుప్పల్ మోటార్స్ సేల్స్ అండ్ సర్వీసింగ్ సెంటర్ ను మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత స్వయం ఉపాధితో,స్వశక్తితో ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు.సర్వీసింగ్ సెంటర్ నిర్వాహకులు మేడి నరేష్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో మునుగోడు నియోజకవర్గం ఎన్నికల సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్,చౌటుప్పల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనారెడ్డి, మాజీ బ్లాక్ అధ్యక్షుడు గుండు మల్లయ్య గౌడ్, మాజీ మున్సిపల్ అధ్యక్షులు మోగుదల రమేష్ గౌడ్,తాజా మాజీ కౌన్సిలర్లు కొయ్యడ సైదులు గౌడ్,కాసర్ల శ్రీనివాసరెడ్డి,బాబా షరీఫ్,బండమీది మల్లేష్,కొరగోని లింగస్వామి,సందగల్ల సతీష్ గౌడ్,యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రాచకొండ భార్గవ్, మాధగోని శేఖర్ గౌడ్,ఉడుగు శ్రీనివాస్ గౌడ్,హన్ను బాయి, నెలపట్ల గ్రామ శాఖ అధ్యక్షుడు పాలమాకుల నరసింహ,మాచర్ల సంతోష్,వీరమల్ల సత్తయ్య,చింతల సాయిలు,సిలివేరు శ్రీశైలం,గంగాపురం నాగేష్,సల్వేరు నరసింహ,మలిగే మల్లేశం,రావుల స్వామి,దేప రాజు,తడక వెంకటేష్ పాలమాకుల యాదయ్య,కోరగోని నరసింహ,గుండు రాజు, గుండు దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

# అంతరాష్ట్ర గంజాయి స్మగ్లింగ్ రాకెట్ ను చేదించిన చౌటుప్పల్ పోలీసులు

**- ఆంధ్ర నుంచి మహారాష్ట్రకు గంజాయి అక్రమ రవాణా**
**- పంతంగి టోల్ ప్లాజా వద్ద అదుపులోకి తీసుకున్న పోలీసులు**
**- స్విఫ్ట్ డిజైర్ కారు, రెండు సెల్ ఫోన్లు,102 కిలోల గంజాయి స్వాధీనం-**
**- డిసిపి ఎం.రాజేష్ చంద్ర**



చౌటుప్పల్,మార్చి 2 (నిజం చెపుతాం):యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల పరిధిలోని పంతంగి టోల్ ప్లాజా వద్ద శనివారం చౌటుప్పల్ పోలీసులకు అందిన విశ్వాసనీయ సమాచారం మేరకు సంయుక్తంగా ఆపరేషన్ నిర్వహించి గంజాయి అక్రమ రవాణా చేస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు.డిసిపి ఎం.రాజేష్ చంద్ర ఆదివారం ఉదయం 10:30 గంటలకు చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా డిసీపీ మాట్లాడుతూ మార్చి01 శనివారం సాయంత్రం చౌటుప్పల్ పోలీసులు ఆంధ్ర నుంచి గంజాయి అక్రమంగా రవాణా అవుతుందన్న విశ్వాసనీయమైన సమాచారంతో పంతంగి టోల్ ప్లాజా వద్ద పికెటింగ్ ఏర్పాటు చేసి వాహనాలను తనిఖీ చేశారు.ఈ తనిఖీల్లో మహారాష్ట్రకు చెందిన నకుల్ కైలాష్ గైక్వాడ్(36)అనకాపల్లి జిల్లా కన్నూరు పాలెం గ్రామానికి చెందిన గంజాయి వ్యాపారి వీరబాబు ద్వారా, మహారాష్ట్రలో ఉండే ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన గంజాయి వ్యాపారి సేటు అనే వ్యక్తికి గంజాయి చేరవేసేందుకు మారుతి సుజుకి స్విఫ్ట్ డిజైర్ ఎంహెచ్ 12ఎఫ్ కే 6065 కారు డిక్కీలో సుమారు102 కిలోల గంజాయి అక్రమ రవాణా చేస్తుండగా ఏసీపీ మధుసూదన్ రెడ్డి నేతృత్వంలో అతన్ని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.తను ప్రయాణిస్తున్న స్విఫ్ట్ డిజైర్ కారుకు వివిధ రాష్ట్రాలకు చెందిన నకిలీ నెంబర్ ప్లేట్లను మారుస్తూ పోలీసులకు అనుమానం రాకుండా గత 5 సంవత్సరాలుగా గంజాయి అక్రమ రవాణా చేస్తున్నాడని తెలిపారు. నిందితుడు మొదట్లో ప్రమోద్ మరియు అతని యజమాని అయిన సచిన్ తో పని చేసేవాడని ఇప్పుడు వారి మధ్య గొడవలు వచ్చి ప్రస్తుతం సేటు అనే వ్యక్తితో చేతులు కలిపి గంజాయి అక్రమ రవాణా చేస్తున్నాడని తెలిపారు. పోలీసులు అదుపులోకి తీసుకున్న నిందితుడి వద్ద నుండి దాదాపు 102 కేజీల గంజాయి,మారుతి సుజుకి స్విఫ్ట్ డిజైర్ వాహనం,2మొబైల్ ఫోన్లు,వివిధ రాష్ట్రాలకు చెందిన కారు నకిలీ నెంబర్







ప్లేట్లు,ఎయిర్టెల్ మరియు బజాజ్ కంపెనీలకు చెందిన ఫాస్ట్ ట్యాగ్ లు,2వేల రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నారు.నిందుతునిపై కేసు నమోదు చేసి,జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ముందు హాజరు పరుస్తామని తెలియజేశారు.ఆంధ్రాలో గంజాయి ఇచ్చిన వీరబాబు మరియు మహారాష్ట్రలో డెలివరీ తీసుకుంటున్న సేటు అనే ఇద్దరు వ్యక్తులపై కూడా చర్యలు తీసుకునే విధంగా టీం లను పంపించామని తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం గంజాయిపై ఉక్కు పాదం మోపుతుందని తెలిపారు.డ్రగ్స్ అనేది ఒక తరాన్ని అంతం చేసే వ్యసనం అని,గంజాయి సప్లయ్ మరియు తాగే వారిపై చర్యలు తీసుకుంటున్నామని దీనికి ప్రజలు కూడా సహకరించి,సమాచారం ఇచ్చినచో వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని డిసిపి రాజేష్ చంద్ర తెలియజేశారు.ఈ ఆపరేషన్ లో పాల్గొన్న ఏసిపి పి.మధుసూదన్ రెడ్డి,చౌటుప్పల్ సిఐ జి.మన్మధ కుమార్,ఎస్సైలు ఎస్.కృష్ణ మాల్, కె.యాదగిరి,భూదాన్ పోచంపల్లి ఎస్సై కే.భాస్కర్ రెడ్డి,హెడ్ కానిస్టేబుల్ సత్యనారాయణ కానిస్టేబుళ్లు సందీప్,భరద్వాజ్ మరియు హోంగార్డ్ పాపయ్య తదితర పోలీసులకు రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు తరపన రివార్డును డీసీపీ రాజేష్ చంద్ర వారి చేతుల అందజేశారు.గత సంవత్సరం లో యాదగిరిగుట్ట మరియు బీబీనగర్ పోలీస్ స్టేషన్ ల పరిధిలో సింతటిక్ డ్రగ్ పట్టుబడగా,ఈ సంవత్సరం చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ 102కేజీ ల గంజాయి అతి పెద్దదని అన్నారు.జిల్లాలో పెరుగుతున్న జనాభా దృశ్య నేరాల సంఖ్య కూడా పెరుగుతుందడంతో యాదాద్రి భువనగిరి జిల్లాలో మరో మూడు 1.యాదాద్రి టెంపుల్ 2.రాగిరి, 3.చౌటుప్పల్ మండల పరిధిలోని దండు మల్కాపురం పోలీస్ స్టేషన్ ల ఏర్పాటుకు ప్రభుత్వాని ప్రత్తిపాదన పంపామని తెలిపారు.

## బాధిత కుటుంబానికి బియ్యం అందజేసిన కేదారి గౌడ్



రాజాపేట,మర్చి 2(నిజంచెపుతాం)రాజపేట మండల కేంద్రం బెస్త గూడెంలో ఇటీవల మరణించిన గౌటే (బొర్ర) లక్ష్మయ్య కుటుంబాన్ని స్వాతి చికెన్ సెంటర్ నేమిలె కేదారీ గౌడ్ ఆదివారం పరామర్శించి. 50 కిలోల బియ్యం అందజేశారు.ఈ కార్యక్రమంలో గౌటే రజు,మల్లేష్,బాలమల్లయ్య,చంద్రయ్య,నర్సయ్య,బాల్నరసయ్య,ఆంజనేయులు, బాలరాజు, శ్రీను,భాస్కర్,సాయి, చెరుకు కర్ణకార్,పిండికూర మహేష్,చింటు, భాను, దిడ్డి అవినాష్,సట్టు నాని, జూపల్లి విజయ్ తదితరుల పాల్గొన్నారు.

## ఆత్మీయ సమ్మేళన వేదిక.... స్నేహితుల కొలువు ఈ వేదిక




తుర్కపల్లి, మార్చ్ 02(నిజం చెపుతాం) మండలలోని దత్తయిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1999 -2000 సంవత్సరంలో చదివిన 10వ తరగతి బ్యాచ్ విద్యార్థులు ఆదివారం తాము చదువుకున్న పాఠశాల లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తాము చదువుకున్న రోజుల నాటి, ప్రస్తుత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు.ప్రస్తుతం స్థిరపడిన పరిస్థులను తెలుపుకుంటూ సంతోషాన్ని పంచుకున్నారు. అనంతరం తమకు విద్య నేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ,పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఇష్టపడి చదివితే విజయం మనదే...

(తిరుమలగిరి సాగర్) మార్చి 2(నిజం న్యూస్ ) పదవ తరగతి విద్యార్థులకు ఎస్ ఎఫ్ ఐ జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్లి భారత విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో తిరుమలగిరి మండల కేంద్రం పాఠశాలలో పదోతరగతి విద్యార్థులకు పరీక్ష నిర్వహించడం జరిగింది అనంతరం నాగార్జున సాగర్ డివిజన్ అధ్యక్షులు నల్లబెల్లి జగదీష్ మాట్లాడుతూ మొదటిసారిగా కామన్ పరీక్షలు రాయడానికి సిద్ధమవుతున్న తరుణంలో విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు మరియు మొదటిసారి పరీక్షలకు హాజరై విద్యార్థులలో ఆందోళన భయం లాంటివి ఉండకుండా విద్యార్థులు ధైర్యంగా పరీక్షలు రాయడం కోసం ఈ ప్రతిభా పరీక్షలు ఉపయోగపడుతుంది అన్నారు. విద్యార్థులు ఈ పోటీ ప్రపంచంలో నిలబడాలంటే విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి మంచి మాటలతో పాస్ అయి ఉన్నత స్థానాలకు ఎదగాలని భారత విద్యార్థి పేడరేషన్ ఎస్ఎఫ్ఐ కోరుకుంటున్నారు. ప్రభుత్వ ,ప్రవేట్ కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో చదువుకునే పేద మధ్య తరగతి విద్యార్థులు



తల్లిదండ్రులు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రణాళిక బద్ధంగా చదివితే కచ్చితంగా అనుకున్న లక్ష్యాన్ని చేరుకుంటారని అన్నారు విద్యార్థినీ విద్యార్థులు శ్రమ మీ ఆయుధం అయితే విజయం మీ బానిస అవుతుందని సంగతి గుర్తుంచుకోవాలని అన్నారు. భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఎప్పుడు బంద్ లు ఆందోళనలు కార్యక్రమాలు కాకుండా విద్యార్థులకు మోడల్ టాలెంట్ టెస్ట్, మోడల్ ఎంసెట్, మరియు విద్యార్థులకు క్రీడా పోటీ లాంటి నిర్వహించడం జరుగుతుందని అన్నారు. రవి అస్తమిచని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన భగత్ సింగ్, చేగువేరా ఆశయాలతో స్వాతంత్ర ,ప్రజాస్వామ్య ,సోషలిజం లక్ష్యాలతో దేశభక్తి గల విద్యార్థి సంఘం గావుంటుందని అన్నారు . మా దేహం ముక్కలైన ఈ దేశాన్ని ముక్కలు కానివ్వమంటూ దృఢ సంకల్పంతో పనిచేస్తున్న భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ లో విద్యార్థులు చేరి అందరికీ విద్యా వైద్యం అందింతవరకు భారత విద్యార్థి పరిరక్షణ సమస్యల పోరాటాలు నిర్వహిస్తుందని ఈ పోరాటంలో విద్యార్థులు కలిసి రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ,శివ ,మధు,గోపి,తేజ, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కు ఉత్తరాలు పంపిన ఉద్యమ కళాకారులు




వలిగొండ మార్చి 2 (నిజం చెపుతాం) ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఎన్నికల మేనిఫెస్టోలో ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో ఆదివారం ఉద్యమ కళాకారులు స్థానిక పోస్ట్ ఆఫీస్ లో ఉత్తరాలు వేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు శీలం స్వామి, గౌరవ అధ్యక్షుడు కళ్లెం లక్ష్మారెడ్డి, మండల అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్, కళాకారుల జిల్లా అధ్యక్షుడు మల్లం వెంకటేశం, బత్తిని రవీందర్ గౌడ్, కళాకారుల గౌరవ అధ్యక్షుడు ఎదురుగట్ల యాదగిరి, పెద్ద యాదగిరి, సందయ్య, లక్ష్మయ్య, భాస్కర్, నాగిళ్ల రాములు తదితరులు పాల్గొని ఉత్తరాలు వ్రాసి పోస్ట్ బాక్స్ లో వేసినారు.

# ఘనంగా జేఏసీ చైర్మన్ కళ్లెం లక్ష్మారెడ్డి జన్మదినం

వలిగొండ మార్చి 2 (నిజం చెపుతాం)ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన తొలి, మలిదశ ఉద్యమ జెఎసి కన్వీనర్, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం యాదాద్రి భువనగిరి జిల్లా గౌరవ అధ్యక్షులు మండలంలోని కేర్చిపల్లి గ్రామానికి చెందిన కళ్లెం లక్ష్మారెడ్డి తను డిగ్రీ చదివే రోజులలో తెలంగాణ తొలి దశ ఉద్యమం సాగింది. అందులో మొదటి నుండి అనేక ఇబ్బందులను ఎదుర్కొని, చదువు ఒక సంవత్సరం నిలిచిపోయినా అదరక బెదరక నిలబడి పోరాడినారు. నాడు ఉద్యమానికి వలిగొండ జేఏసీకి చైర్మన్ గా పనిచేశారు. అనంతరం ఉపాధ్యాయ వృత్తిలో చేరి ఉపాధ్యాయ వృత్తి కొనసాగిస్తూనే తెలంగాణ రాష్ట్ర సాధన అవసరమని నిరంతరం చైతన్య స్ఫూర్తిని అందిస్తూ కొనసాగించారు. మలి దశ తెలంగాణ ఉద్యమంలోనూ వలిగొండలో అన్ని పార్టీలు, ప్రజా సంఘాలు, వ్యక్తులు అందరిని కలిపి ఉద్యమం సాగించే క్రమంలో మండలంలో ఉద్యమ జెఎసి కన్వీనర్ గా పనిచేశారు. గత ఆరేడేళ్లుగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చైర్మన్ గౌరవ డాక్టర్ చీమ శ్రీనివాస్ నాయకత్వంలో తెలంగాణ ఉద్యమంలో పనిచేసి అవస్థలు పడుతున్న ఉద్యమకారుల సంక్షేమం, ఆత్మగౌరవం కోసం జరుగుతున్న ఉద్యమంలో కూడా లక్ష్మారెడ్డి ముందు నిలిచారని ఉద్యమ కళాకారుల ఫోరం నాయకులు పేర్కొన్నారు. 2024 సంవత్సరంలో యాదాద్రి భువనగిరి జిల్లా గౌరవాధ్యక్షులుగా నియమితులై ఉద్యమకారుల సభలు సమావేశాలకు హాజరై తమ విలువైన అనుభవాలను పంచుతూ ఉద్యమకారుల హక్కుల సాధన కోసం ముందుకు నడిపిస్తున్నారన్నారు. ఆదివారం వలిగొండ పట్టణ పోస్ట్ ఆఫీస్ వద్ద తెలంగాణ ఉద్యమ కళాకారుల ఆధ్వర్యంలో 78వ సంవత్సరంలో అడుగెడుతున్న తెలంగాణ ఉద్యమ కేతనం కళ్లెం లక్ష్మారెడ్డి జన్మదిన సందర్భంగా కేకు కట్ చేసి, పూలమాల, శాలువాతో జన్మదినం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన



వారిలో శీలం స్వామి, బత్తిని రవీందర్, మల్లం వెంకటేశం, మారగోని శ్రీనివాసగౌడ్ ఎదురుగట్ల యాదగిరి, పెద్ద యాదగిరి, సందయ్య, లక్ష్మయ్య, భాస్కర్, నాగిళ్ల రాములు తదితరులు ఉన్నారు.

## జూకంటి ప్రవీణ్ ను సన్మానించిన కురుమ సంఘం నేతలు



రాజపేట,మార్చి2(నిజంచెపుతాం) రెండు దశాబ్దాల అవిశ్రాంత పోరాట యోధుడు బీసీ సంక్షేమ సంఘం నేత జూకంటి ప్రవీణ్ కుమార్ ను మండల కురుమ సంఘం నాయకులు బండి శ్రీనివాస్, పోసుగొండ మధు పారుపల్లిలోని ఆయన స్వగృహంలో ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలు అనుసరించాల్సిన వ్యూహంపై సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం బీసీ నేత జూకంటి ప్రవీణ్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీలకతీతంగా బీసీ అభ్యర్థులకు పట్టం కట్టాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. త్వరలోనే స్థానిక ఎన్నికలు -బీసీల స్థితిగతులు అనే అంశంపై మండల స్థాయి సమావేశం నిర్వహించి దీనికి బీసీ మేధావులను, కుల సంఘాల నాయకులను, అన్ని రాజకీయపక్షాల నాయకులను ఆహ్వానించనున్నట్లు ఆయన తెలిపారు.

# పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో "లోకం పోకడ" పుస్తకావిష్కరణ

నకిరేకల్ మార్చి 2 ( నిజం చెప్తాం )మండలంలోని నోముల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1979 - 80 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ సమ్మేళనంలో పూర్వ విద్యార్థి యరకల యాదయ్య రచించిన లోకం పోకడ కవిత్వ పుస్తకాన్ని నాటి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముసుకు కృష్ణారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాహిత్యాన్ని పెంపొందించుటకు కవులు, రచయితలకు అండదండగా ఉండి పుస్తక ముద్రణలకు ప్రోత్సహించాలని పేర్కొన్నారు.దయనీయ స్థితిలో ఉన్న పాఠశాల అభివృద్ధికి ఆర్థిక సహాయం అందజేయాలని కృష్ణారెడ్డి విజ్ఞప్తి చేశారు. విజ్ఞప్తికి స్పందించిన పన్నాల జనార్ధన్ రెడ్డి రూ. 50 వేలు, ముసుకు రమేష్ రెడ్డి రూ. 50 వేలు, గింజల నరసింహారెడ్డి రూ. 10 వేలు, సిహెచ్. చంద్రమౌళి రూ. 20 వేలు విరాళం ప్రకటించారు.ఈ కార్యక్రమంలో



నాటి ఉపాధ్యాయులు గింజల నరసింహారెడ్డి, ఆర్వీ. ప్రభాకర్ రావు, కె.వెంకటయ్య, సి.హెచ్. చంద్రమౌళి, సుగుణ, పూర్వ విద్యార్థులు పన్నాల జనార్దన్ రెడ్డి, ముసుకు రమేష్ రెడ్డి, తోకల సంజీవరెడ్డి, గుండం రాజు రామచంద్రరావు, రాచకొండ కృష్ణయ్య, కనుకల సత్యానారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విజ్ఞాన్ వైభవ్ 2025 జాతీయ విజ్ఞాన దినోత్సవం









ఇబ్రహీంపట్నం,మార్చి2,(నిజం చెపుతాం) రక్షణ పరిశోధన మరియు అభివృద్ధి సంస్థ (డీఆర్డీఓ), వైమానిక సంఘం (ఏఈఎస్ఐ), యువత శ్రేష్ఠత కొరకు కలాం సంస్థ (కేఐవైఈ)) విజ్ఞాన్ వైభవ్ 2కే25, జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని పురస్కరించుకుని 2025 ఫిబ్రవరి 28 నుండి మార్చి 2 వరకు హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో అట్టహాసంగా జరిగింది. రక్షణ పరిశోధన మరియు అభివృద్ధి సంస్థ (డీఆర్డీఓ), వైమానిక సంఘం (ఏఈఎస్ఐ), మరియు యువత శ్రేష్ఠత కొరకు కలాం సంస్థ (కేఐవైఈ) సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమం, భారతదేశ రక్షణ, వాయుసేన, శాస్త్ర పరిశోధనలలో సాధించిన పురోగతిని కళ్ళకు కట్టింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రక్షణ మంత్రి శ్రీ రాజ్‌నాథ్ సింగ్, తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గార్లు హాజరయ్యారు. ఈ ప్రదర్శన లక్షకు పైగా ప్రజలను ఆకర్షించింది. యువత శ్రేష్ఠత కొరకు కలాం సంస్థ వ్యవస్థాపకులు మరియు ఛైర్మన్ నరేష్ ఇండియన్, మరియు మార్గదర్శకులు డాక్టర్ జి. సతీష్ రెడ్డి, మాజీ ఛైర్మన్ రక్షణ పరిశోధన మరియు అభివృద్ధి సంస్థ. యువత శ్రేష్ఠత కొరకు కలాం సంస్థ విద్యార్థి సమన్వయకర్తలు ఎస్.కే. గౌస్, కడారి జోహానస్ కెప్లర్, ప్రధాన నిర్వాహకుడు మనోజ్, సమన్వయకర్తలు ధనరాజ్, అనిల్, సృజన్, ఆకాష్, వినయ్ వంటి వారు లక్ష మంది విద్యార్థులతో సమన్వయం చేశారు. రక్షణ సాంకేతికతలు, ఉపాధి అవకాశాలను వివరిస్తూ, డ్రోన్లను గుర్తించి నిలువరించే అధునాతన జామ్మర్‌ను ప్రదర్శిస్తూ ఈ ప్రదర్శన విజయవంతమైంది.

## ఘనంగా మాజీ ఎంపీ బూర నరసయ్య జన్మదిన వేడుకలు



రాజపేట, మార్చి2 (నిజంచెపుతాం) భువనగిరి మాజీ పార్లమెంట్ సభ్యులులు బూర నర్సయ్య గౌడ్ జన్మదిన వేడుకలు భువనగిరిలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఉట్కూరి అశోక్ గౌడ్ బూర నర్సయ్యను శాలువాతో సత్కరించి, యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామి వారి ఫోటో, ప్రసాదం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జిల్లా స్వర్ణ కార సంఘం ఉపాధ్యక్షుడుగా ముప్పవరం ప్రవీణ్ కుమార్ నియామకం



మునుగోడు మార్చి02 (నిజం న్యూస్): మునుగోడు మండల కేంద్రానికి చెందిన ముప్పావరం ప్రవీణ కుమార్ ను ఆదివారం జరిగిన జిల్లా స్వర్ణ కార సంఘం సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు గా ఏకగ్రీవంగ ఎన్నుకొన్నారు. ఈ ఈ నియామక పత్రన్ని జిల్లా అద్యక్షుడు ఆయనకు అందజేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ సంఘం బలపేతనికి కృషి చేస్తానని, తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర ఉపాధ్యక్షుడు కర్ణకంటి సత్యం,జిల్లా అధ్యక్షుడు రాచకొండ యాదగిరి, జిల్లా కార్యదర్శి ఇనుగుర్తి గోవర్ధన చారి స్వర్ణకార సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు...

## మెడిసిటి హాస్పిటల్ వారి మెగా ఉచిత వైద్య శిబిరం

తుర్కపల్లి, మార్చ్ 02(నిజం చెపుతాం) : మెడిసిటీ హాస్పిటల్, ఘనపూర్, మేడ్చల్ వారి ఆధ్వర్యంలో దత్తాయిపల్లి గ్రామపంచాయతీ దగ్గర అనగా తేది 03/03/2025 సోమవారం రోజున ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించబడును అని మార్కెటింగ్ ఇంచార్జి బాబు గౌడ్ తెలిపారు.ఈ వైద్య శిభిరంలో బీపీ, షుగర్ పరీక్షలు మరియు కంటి పరీక్షలతో పాటు చెవి,ముక్కు,గొంతు,వరిబీజము,బీజకుట్టు,గడ్డలు,కనథులు,థైరాయిడ్ గడ్డలు,గర్భసంచికి సంబంధించిన సమస్యలు,కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు,చర్మ సమస్యలు,మోకాళ్ళ నొప్పులు,నడుము నొప్పులు, ఊపిరితిత్తుల సమస్యలు కూడా చూడబడును.మందులు ఉచితంగా పంపిణీ చేయబడును.ఇట్టి అవకాశాన్ని గ్రామ ప్రజలు, చుట్టు ప్రక్కల గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవలసిందిగా మనవి చేశారు.ఈ పరీక్షలో పాల్గొనేవారు ఫోన్ నెంబర్ మరియు ఆధార్ కార్డు తప్పనిసరిగా తీసుకుని రావాలని కోరారు.

## పుట్టపాక పద్మశాలి కుల బాంధవుల సమావేశం



సంస్థాన్ నారాయణపురం, మార్చి2 (నిజం చెపుతాం): యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం పుట్టపాక గ్రామ పద్మశాలి కుల బాంధవుల సమావేశం ఆదివారం మార్కండేశ్వర దేవాలయ ప్రాంగణంలో నిర్వహించారు. ఈ సమావేశంలో పుట్టపాకలో ఉన్న మూడు పద్మశాలి కుల సంఘాలను రద్దుచేసి నూతన కమిటీని ఎన్నుకొనుటకు గాను ఒక స్టీరింగ్ కమిటీని ఏర్పాటు చేయడం చేశారు.ఈ స్టీరింగ్ కమిటీలో సభ్యులుగా,చుంచు రంగారావు,గుండు గోవర్ధన్,కొలను అయోధ్య మరియు లీగల్ అడ్వైజర్, గజం గురునాథం, సామల వెంకటేశం,మాజీ సర్పంచ్ మాజీ ఎంపిటిసి బిట్రా శంకర్రావు,గజం అయోధ్య,గంజి కృష్ణయ్య,వీరిని స్టీరింగ్ కమిటీ సభ్యులుగా నియమిస్తూ పద్మశాలి కులాబాంధవులందరూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ స్టీరింగ్ కమిటీ ఆధ్వర్యంలోనూతన కమిటీని ఎలక్షన్ ద్వారా ఎన్నుకునే విధంగా ఎలక్షన్లుతయారుచేసి గ్రామ కుల బాంధవులందరికీ తెలియపరుస్తారు.ఎలక్షన్ విధివిధానాలు మరియు తేదీ నిర్ణయం చేసి త్వరలో తెలియపరుస్తామన్నారు.

## జన్నారెడ్డి భరత్ చంద్రారెడ్డికి ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలి

**- రావూరి రామచంద్రయ్య, సివిల్ ప్రొడక్షన్ లీగల్ సర్వీస్ స్టేట్ ఇన్చార్జి. కాంగ్రెస్ సీనియర్ లీడర్.**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చ్ 2,( నిజం న్యూస్)కాంగ్రెస్ పార్టీని వారి భుజస్తంభాలపై అధికారం ఉన్నా లేకపోయినా పార్టీ కోసం కష్టపడి నలుగురు ఎమ్మెల్యేలను గెలిపించుకున్న, మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, జన్నారెడ్డి భరత్ చంద్రారెడ్డికి వారి తండ్రి జన్నా రెడ్డి జనార్దన్ రెడ్డి మహబూబాబాద్ నియోజకవర్గంలో ఐదుసార్లు ఎమ్మెల్యేగా తిరుగులేని విజయం సాధించారు. వారు మరణించిన తర్వాత వారి వారసుల్లో రెండో వారైనా చెన్నారెడ్డి భరత్ చంద్రారెడ్డి కాంగ్రెస్ పార్టీని భుజస్తంబాలపై వేసుకొని ఎన్ని ఇబ్బందులు వచ్చినా జిల్లాలో కార్యకర్తలకు నేనున్నానని భరోసా ఇస్తున్న మంచి మనసున్న నాయకుడు భరత్ చంద్ర రెడ్డి వారికి ముఖ్యమంత్రి, పిసిసి అధ్యక్షులు ఆలోచించి వారికి ఎమ్మెల్సీ ఇవ్వాలని కాంగ్రెస్ కార్యకర్తలు అందరూ ముక్తకంఠంతో కోరుచున్నాము. సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎల్లందు నియోజక వర్గం మహబూబాబాద్ పార్ల పార్లమెంట్ లోని గార్ల బయ్యారం మండలంలోని సీనియర్ కాంగ్రెస్ కార్యకర్తలు ముక్తకంఠంతో జన్నారెడ్డి భరత్చంద్ర రెడ్డి కి ఎమ్మెల్సీ ఇవ్వాలని కోరుచున్నాము. ముఖ్యమంత్రి ఈ విషయంలో ఆలోచించాలని ప్రార్థన.

## వైద్యానికి ఆర్థిక సహాయం అందజేసిన జయశంకర్ ఫౌండేషన్





జయశంకర్ భూపాలపల్లి/టేకుమట్ల నిజం చెపుతాం మార్చి 2: జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం రామకృష్ణాపూర్ (వి) గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన నాంపల్లి మహేష్ తాపీ మేస్త్రి పని చేసుకుంటూ భార్య పిల్లల్ని పోషించుకుంటున్నాడు ఇటీవల పనికి వెళ్లి తిరిగి వస్తుండగా మార్గమధ్యలో లారీ ఆక్సిడెంట్ కావడంతో అతని తలకు బలమైన గాయం కావడంతో హైదరాబాదులోని హాస్పటల్ కు తీసుకెళ్లడం జరిగింది డాక్టర్లు తలకు స్కానింగ్ చేసి చూస్తే రక్తం గడ్డ కట్టిందని వెంటనే ఆపరేషన్ చేయాలని డాక్టర్లు చెప్పడంతో వారి దగ్గర ఆపరేషన్ కు డబ్బులు లేకపోవడంతో వారి కుటుంబం, దాతల సహాయకారం కోరగా విషయం తెలుసుకున్న ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి వారి ఊరుకు వెళ్లి వారి కుటుంబాన్నికి మనో ధైర్యం కల్పించి వారికి 5000, వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది అలాగే వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా కల్పించారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాల వేసిన డాక్టర్. వివేక్

**- పిడికిలి ఎత్తి పోరాడి గెలిచిన యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్.**

**- శ్రీ లక్ష్మి నరసింహ సీతారామచంద్రస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 02 ,(నిజ%శీ% న్యూస్)సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చరిత్రకెక్కిన వీరుడు. తెల్లోడిమీద తిరుగుబాటు చేసి దేశానికి స్వాతంత్ర్యం సంపాదించి పెట్టిన ఎందరో స్వాతంత్ర్యసమరయోధులకు చరిత్రలో స్థానం దక్కడం సంతోషించదగిన విషయం. కానీ తెల్లోడు మన దేశంపై కన్నేయడం కంటే ముందే సామ్రాజ్యవాద కాంక్షతో దేశాన్ని.. మరీ ముఖ్యంగా తెలంగాణ ప్రాంతాన్ని పట్టిపీడిస్తున్న మొఘల్ పాలకుల అరాచకాలను, భూస్వాములు, దొరల గుత్తాధిపత్యాన్ని ఎదిరించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని డాక్టర్ వివేక్ అన్నారు. తానే సొంతంగా ఒక రాజ్యాన్ని ఏర్పాటు చేసుకున్నారు అని అన్నారు..ఈ కార్యక్రమంలో కిసాన్ పరివార్ సంస్థ మరిపెడ మండల కోఆర్డినేటర్ వెంకటేశ్వర్లు, ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు భీమా నాయక్, సీరోల్ మండల కోఆర్డినేటర్ విష్ణు, కురవి మండల కోఆర్డినేటర్ శివవర్మ నాయక్,సోమన్న,రవి,శంకర్ ,గ్రామ ఇన్చార్జి ప్రవీణ్,పాపిరెడ్డి,కోట వెంకటరెడ్డి మల్లారెడ్డి బాబు పులుసు మల్లేశం గ్రామస్తులు మిగతా నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ గార్ల టౌన్ అధ్యక్షుడిగా గద్దపాటి నరసింహారావు





గార్ల,మార్చి 2, నిజం న్యూస్:-ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మంద కృష్ణ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ జిల్లా,మండల,గ్రామ స్థాయిలో నూతన కమిటీల నియామకం కోసం గార్ల మండలం జీవంచిపల్లి గ్రామం బొడ్రాయి సెంటర్ లో సమావేశం నిర్వహించి నూతన కార్యవర్గాన్ని ఎమ్మార్పీఎస్ గార్ల టౌన్ అధ్యక్షుడిగా గద్దపాటి నరసింహారావు మాదిగను నియమిస్తూ ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు మహబూబాబాద్ జిల్లా ఇంఛార్జి గుగ్గిళ్ళ పీరయ్య మాదిగ తెలిపారు. జాతీయ నాయకులు గుగ్గిళ్ల పిరయ్య మాదిగ మాట్లాడుతూ ఏబిసిడి వర్గీకరణ తప్పకుండా అమలు అవుతుందనీ మన రాష్ట్రం కూడా సుముఖంగా ఉన్నట్లు చెప్పారు.ఉద్యమం చివరి దశ కి చేరుకుంది. ప్రతి ఒక్క మాదిగ బిడ్డ నీ ఉద్యమంలో భాగమై రాబోవు తరాలకు ఆదర్శంగా ఉండాలని అన్నారు. మందకృష్ణ మాదిగ భవిష్యత్తులో చేయబోయే కార్యక్రమాల్లో భాగం కావాలని అలాగే జనాభా దామాషా ప్రకారం మాదిగ కులంకు రావాల్సిన రిజర్వేషన్ 15% వాటా అనేది కచ్చితంగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరినామని చెప్పారు. గార్ల ఎమ్మార్పీఎస్ టౌన్ అధ్యక్షుడిగా గద్దపాటి నరసింహారావు తో పాటు ఉపాధ్యక్షుడుగా సిరిపంగి రంజిత్,ప్రధాన కార్యదర్శిగా వడ్డేపల్లి మహేష్, అధికార ప్రతినిధి రంపే గిరివర్మ, ట్రెజరీగా దుద్దెల పవన్, ప్రచార కార్యదర్శి వంగూరి అజయ్, వల్లపుదాసు చైతన్య, దేశపాక శ్రీకాంత్, ఆర్గనైజర్ దేశపాక సాయినాథ్ కోఆర్గనైజర్ గా తిప్పారపు నాగరాజు,ఏర్పుల విజయ్ గౌరవ సలహాదారులు గిన్నారపు సీతారాములు,జింక రవి,కత్తుల ప్రశాంత్,సలహాదారులు గా మెరుగు క్రాంతి, పెద్దపంగి హనుమంతరావు,తర్రి శ్రీకాంత్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## ఆరో మిత్ర హెల్త్ టు ఆల్ సేవ సంస్థ ఆఫీస్ ప్రారంభోత్సవం

**ముఖ్య అతిధిగా పాల్గొన్న డాక్టర్ వివేక్, కిసాన్ పరివార సంస్థ సీఈవో**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చ్ 2,( నిజం న్యూస్)మహబూబాబాద్ జిల్లా కేంద్రం నెహ్రూ సెంటర్ లో ఆదివారం ఆరో మిత్ర హెల్త్ టు అల్ సంస్థ ఆఫీస్ నీ ముఖ్య అతిథిగా పాల్గొని రిబ్బెన్ కట్ చేసి ప్రారంభించిన డాక్టర్. వివేక్ ఈ సంధర్బంగా మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతంలో అణగారిన బీద ప్రజలకు మెరుగైన వైద్యపరీక్షలు నిర్వహించాలనా అని అన్నారు..మెరుగైన వైద్య పరీక్షలు అందించాలని ఉద్దేశంతో మెగా మాట్రిక్స్ డయాగ్నొస్టిక్ సెంటర్ నీ ప్రారంభించారు..అందరికి 50% రాయితీ వైద్య పరీక్షలు నిర్వహించాలని సంస్థని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్. నెహ్రూ నాయక్ ,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండీ.ఫరీద్ , ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు భీమా నాయక్, తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# ఘనంగా శ్రీపాదరావు జయంతి వేడుకలు

**- శ్రీపాదరావు సేవలు చిరస్మరణీయం**
**- కాంగ్రెస్ జిల్లా సెక్రెటరీ కనకరాజు**



చందుర్తి మార్చి 2(నిజం న్యూస్):చందుర్తి మండలం రామన్నపేట గ్రామంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ జిల్లా సెక్రెటరీ భీమరాజు కనకరాజు ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దుద్దిల్లా శ్రీపాదరావు 88వ జయంతి వేడుకలను కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా అయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి పండ్లు, స్వీట్లుపంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ సెక్రెటరీ భీమరాజు కనకరాజు మాట్లాడుతూ శ్రీపాదరావు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో స్పీకర్ గా పనిచేసి రాష్ట్ర అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని తెలంగాణ రాష్ట్రంలో ప్రాజెక్టులు నెలకొల్పుటలో ప్రధాన పాత్ర పోషించారని ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఈ సందర్భంగా అన్నారు. ఆయన స్ఫూర్తితోనే వారి కుమారుడైన దుద్దిల్లా శ్రీధర్ బాబు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడుతున్నాడని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో రామన్నపేట గ్రామ మాజీ ఉపసర్పంచ్ నారాయణ, నాయకులు కిషన్, మహిపాల్ రెడ్డి, రామిడి నరేష్, భీమరాజు ఆనందం, రాజయ్య, బొడ్డు రాజయ్య,చెన్నవేణి రవి, నాయిని గంగాధర్, మెరుగు అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# భాధిత కార్యకర్త కుటుంబాన్ని పరమర్శించిన ఎమ్మెల్యే కెటిఆర్



**- 2 లక్షల రూ, ఆర్థిక సహాయం:**

తంగళ్లపల్లి, మార్చి 2, (నిజం చెపుతాం)తంగళ్లపల్లి మండలం టెక్స్ టైల్స్ పార్క్ ఇంధిరమ్మ కాలనీకి చెందిన బి.ఆర్.ఎస్ సీనియర్ నాయకుడు రఘువర్మ కొన్నిరోజుల క్రితం మరణించగా, రాజన్న సిరిసిల్ల జిల్లా ఎమ్మెల్యే కల్వకుంట్ల తారకరామారావు వారి కుటుంబాన్ని పరామర్శించి, రఘు కుటుంబ సభ్యులకు 2 లక్షల రూపాయాలను ఆర్తిక సహాయం అందించారు. అన్నీ విధాలుగా అండగా వుంటామని, భాధిత కుటుంబానికీ వుద్యోగ బద్రతా కల్పిస్థానాని హామి ఇచ్చారు. ఈ సంధర్భంగా దీనికి సహకరించిన జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, సీనియర్ నాయకులు బొల్లి రామ్మోహన్ కి, మాజీ ఎంపీపీ మానస రాజు, మండల అధ్యక్షుడు గజాబింకర్ రాజన్న, మాజీ ఎంపీటీసీ చిలివేరి ప్రసూనా నర్సయ్య, బిఆర్ఎస్ నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలపడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో భాగంగా ఇందిరమ్మ కాలనీ బిఆర్ఎస్ నాయకులు పాలుగోన్నారు.

# అక్రమ కేసులకు భయపడేది లేదు

**- ఎమ్మెల్యే కేటీఆర్:**



తంగళ్లపల్లి, మార్చి 2, (నిజం చెపుతాం)తంగళ్ళపల్లి మండలం జిల్లెల్ల గ్రామంలో గత వారం రోజుల క్రితం జైలుకు వెళ్లి బెయిల్ పై ఇంటికి వచ్చిన రైతు అబ్బాడి రాజిరెడ్డిని, కలిసి వారితో మాట్లాడి వారికి ధైర్యం చెప్పిన ఎమ్మెల్యే కేటీఆర్, మీ వెనక ఎప్పుడూ మా బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందన్నారు, వీరి వెంట జిల్లా అలాగే మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉన్నారు.

# రూ.8 లక్షలతో సచివాలయ ఉద్యోగి పరార్




నిజం న్యూస్ స్పెషల్ బ్యూరో(పల్నాడు జిల్లా): పల్నాడు జిల్లాలో పెన్షన్ డబ్బులతో ఓ సచివాలయ ఉద్యోగి పరారయ్యాడు. దాచేపల్లి మునిసిపాలిటీ పరిధిలో పెన్షన్ల కోసం సచివాలయం - 3 లో వెల్ఫేర్ అసిస్టెంట్ ప్రసాద్ రూ.8.43 లక్షలను బ్యాంకులో డ్రా చేశారు. కానీ వాటిని లబ్ధిదారులకు పంపిణీ చేయకుండానే పారిపోయారు. లబ్ధిదారులు కార్యాలయం ముందు ఆందోళన చేయడంతో, అందరికీ పింఛన్లు పంపిణీ చేస్తామని కమిషనర్ హామీ ఇవ్వడంతో పెన్షన్ దారులు వెనుతిరిగారు.

# రాష్ట్ర స్థాయి కరాటే పోటీలలో గ్లోబల్ షోటో ఖాన్ ఇండియా మినీ స్టేడియం నర్సంపేట విద్యార్థుల ప్రతిభ..

**- బెస్ట్ కోచర్ అవార్డు అందుకున్న కరాటే మాస్టర్ షేక్. జానీ మాస్టం**




నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి మార్చి 2(నిజం న్యూస్ )ఆదివారం రోజున సూర్య సోటో ఖాన్ కరాటే సెల్ఫ్ డిఫెన్స్ అండ్ స్పోర్ట్స్ అకాడమీ వారు ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం కళ్యాణ మండపంలో లోని ఫంక్షన్ హాల్ లో నిర్వహించినటువంటి 7 ఏడవ రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో పలు రాష్ట్రాల మరియు జిల్లాల కరాటే మాస్టర్లు మరియు 5000. మంది కరాటే విద్యార్థులు పాల్గొనగా నర్సంపేట గ్లోబల్ షాటో ఖాన్ ఇండియా మినీ స్టేడియం కరాటే విద్యార్థులు అత్యంత ప్రతిభను కనబరిచి విజేతలుగా నిలిచారు కరాటే పోటీలలో 14.12. సంవత్సరాల బాల బాలికల కటాస్ విభాగాలలో ఆర్ . విగ్నేష్ ఎస్ కే . అష్రాఫ్ ఎన్ . సాయి దీప్తి పి.హన్సిక బి హర్షవర్ధన్ కే . శ్రీ వర్షిత్ గోల్డ్ మెడల్ సాధించగా మరియు 11. 9.6 సంవత్సరాల బాలికల మరియు బాలుల కటాస్ విభాగంలో బి . స్నిగ్ధనాయన . డి . వైదిక్ కె . నిహాంత్ పటేల్ వెండి పథకాలు సాధించడం మరియు %జీ%. శ్రీ వన్ డి . హన్విక ఎం . దేవాన్ష్ బ్రాంజ్ మెడల్స్ సాధించడం జరిగినది వీరికి శిక్షణ ఇచ్చినటువంటి కరాటే కోచ్ షేక్ జానీ మాస్టర్ గారిని పి శ్రీనాథ్ మాస్టర్ అసిస్టెంట్ మాస్టర్ పి మహేష్ గారిని పలు రాష్ట్రాల మాస్టర్లు మరియు సూర్యా కరాటే అకాడమీ ఆర్గ నైజర్ పాయం సురేష్ విద్యార్థులను మరియు షేక్. జానీ మాస్టర్ పి .శ్రీనాథ్ మాస్టర్ లకు బెస్ట్ కోచర్ అవార్డు గుర్తింపును అందజేసి అభినందించడం జరిగినది.మరియు మదర్స్ లాండ్ హై స్కూల్ చైర్మన్ పి . రమేష్ శ్రీ చైతన్య ప్రిన్సిపల్ నవీన్ రావు మరియు గ్లోబల్ షాటో ఖాన్ ఇండియా ఫౌండర్ మాస్టర్ వెంకటేశం మాస్టర్ గార్లు అభినందించారు.

# ఎగ్జామ్ ప్యాడ్స్, పెన్స్ పంపిణీ చేసిన డాక్టర్ వివేక్



గార్ల, మార్చి 2, నిజం న్యూస్:- డెమొక్రటిక్ స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా, ఆధ్వర్యంలో రాజకీయవేత్త, రాష్ట్ర సామాజిక సేవకులు, డాక్టర్ వివేక్ సహకారంతో బయ్యారం, గార్ల మండల కేంద్రంలో ఉన్న కస్తూరిబా బాలికల పాఠశాల మరియు ఇరుసులపురం తదితర ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్, పెన్నులు విద్యార్థులకు అందించారు . డిఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకుడు శాంతి కుమార్,సాయి కుమార్, అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని వివేక్ మాట్లాడుతూ, విద్యార్థులు ఉన్నత చదువు చదివి మంచి ఉద్యోగ అవకాశాలు తెచ్చుకోవాలని కొనియాడారువిద్యార్థులకు ఎలాంటి సమస్యలు వున్న తన వంతు ఎల్లవేళలా సహకారం అందిస్తామని వివేక్ స్పష్టం చేశారు.అదే విధంగా విద్యార్థుల ప్రధాన సమస్యలు అడిగి తెలుసుకున్నారు.త్వరలో కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల సమస్యలు పై జిల్లా కలెక్టర్ ను కలిసి సమస్య పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సూర్య ప్రకాష్ ,శ్రీకాంత్,ఎల్ ఉద్యమకారులు రాష్ట్ర అధ్యక్షులు భీమా నాయక్,సోమన్న, గార్ల మండల నేతలు బాధవత్ యుగంధర్,భూక్యా శ్రీను,రాంసింగ్,రమేష్,సామాజిక ఉద్యమకారుడు తొడేటి శ్రీను,అజ్మీరా వెంకన్న, గంగావత్ శ్రీనివాస్,లక్ష్మణ్, బయ్యారం మండల నేతలు దేవేందర్,వినయ్, చరణ్,తరుణ్,విష్ణు,పూర్ణేష్,రెడ్డి,ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ స్వర్గీయ శ్రీ దుద్దిళ్ల శ్రీపాదరావు గారి 88 వ జయంతి వేడుకలు



మహాదేవపూర్ (భూపాలపల్లి) మార్చి 02 (నిజం చెపుతాం) జయశంకర్ భూపాలపల్లి జిల్లా, మహాదేవపూర్ మండలం, సూరారం గ్రామంలో ఘనంగా శ్రీ దుద్దిళ్ల శ్రీపాద రావు గారి 88వ జయంతి వేడుకలను ఆదివారం రోజున నిర్వహించడం జరిగింది, గ్రామ శాఖ అధ్యక్షులు చల్ల రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి,వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా రమేష్ రెడ్డి మాట్లాడుతూ...శ్రీ పాదరావు గొప్ప వ్యక్తి,మచ్చలేని మహా నాయకుడు..రాజకీయాలలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారని కొనియాడారు.ప్రజల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన ఘనత శ్రీపాద రావు సొంతం చేసుకున్నారని కొనియాడారు.ఈ సందర్భంగా ఆయన ఆశయ సాధనకు కృషి చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మడక ప్రతాపరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు మహేష్, ముల్కల శ్రీనివాస్, ఎల్లంకి రవీందర్, ఓడేటి రాజిరెడ్డి, ఓడేటి లచ్చిరెడ్డి, చల్ల మహేష్, చల్ల రాజేందర్, చల్ల లచ్చిరెడ్డి, కృష్ణమూర్తి, సత్తయ్య, అశోక్, రత్న రాజిరెడ్డి, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చంద్ర శేఖర్ ఆజాద్ ను ఎదుర్కొనలేకనే భౌతిక దాడులు చేస్తున్న గూండాలు..

**- దాడి పాల్పడిన వారిని కఠినంగా శిక్షంచాలి:**
**- భీమ్ ఆర్మీ జిల్లా అధ్యక్షుడు దొబ్బల ప్రవీణ్ కుమార్:**

కొనరావుపేట, మార్చి2, (నిజం చెపుతాం)నిన్నటి రోజు ఉత్తర ప్రదేశ్ మాథూరు జిల్లాలో పర్యటిస్తున్న భీమ్ ఆర్మీ చీఫ్, నాగీన ఎంపీ చంద్రశేఖర్ ఆజాద్ పై కొందరు గుర్తు తెలియని వ్యక్తులు రాళ్ల దాడి చేయడాన్నీ భీమ్ ఆర్మీ జిల్లా అధ్యక్షులు దోబ్బల ప్రవీణ్ కుమార్ తీవ్రంగా ఖండించారు ఈ సందర్భంగా తను మాట్లాడుతూ ఉత్తర రాష్ట్రాలలో కుల వివక్ష, అణిచి వేతకు అంటరాని తనానికి, వ్యతిరేకంగా ప్రభుత్వాలను ప్రశ్నిస్తున్నటు వంటి చంద్రశేఖర్ ఆజాద్ ను ఎదుర్కొనలేక కొంత మంది గుండాలు అతనిపై దాడికి సిద్ధపడుతున్నారని అన్నారు. గతా కొన్ని సంవత్సరాలుగా దళిత గిరిజనుల, మైనార్టీ పక్షాన ఉద్యమిస్తున్న తీరు, ప్రజల నుండి వస్తున్న ఆదరణను చూడలేక అక్కడి యోగి ప్రభుత్వం భౌతిక దాడులు చేస్తున్నారు అని అన్నారు, గతం లో కూడా అతని పై దుండగులు కాల్పులు జరిపిన ఇంత వరకు కూడా వారిని పట్టుకోలేరు అని అన్నారు, చంద్ర శేఖర్ ఆజాద్ పూర్తి స్థాయిలో భద్రతా కల్పించడంలో యోగి ప్రభుత్వం విఫలం అయింది అని, ప్రశ్నించే గొంతులు లేకుండా దళిత మైనార్టీ నాయకులు టార్గెట్ చేసి వారిని అంతం చేయాలని యోగి ప్రభుత్వం కుట్రలు పన్నుతున్నారు అని, వెంటనే యోగి స్పందించి దాడికి పాల్పడిన దుండగులను పట్టుకొని కఠినంగా శిక్షించాలి అని లేదంటే, పెద్ద ఎత్తున ఉద్యమం మలకు సిద్ధం అవుతం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వంశి, సాయి, కుమార్, శ్రీకాంత్, అర్జున్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.



# ఇళ్లు లేని నిరు పేదలకు మూడు సెంట్లు భూమిఇవ్వాలి

**- సిపిఐ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో భూ పోరాటం**

నిజం న్యూస్ స్పెషల్ బ్యూరో(కాకినాడ జిల్లా):కాకినాడ జిల్లా యు. కొత్తపల్లి లో కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీ మేరకు ఇల్లు లేని నిరుపేదలకు మూడు సెంట్లు భూమి ఇస్తామని హామీ ఇచ్చారని, హామీని నేరవేర్చక పోవడంతో సిపిఐ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో భూ పోరాటం చేయనున్నట్లు సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు తెలిపారు. ఉప్పాడ కొత్తపెల్లి మండలం, కొమరగిరి లేఔట్ లో స్థలాలు మంజూరు చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు డిమాండ్ ఈ సందర్బంగా డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన పాత్రికేయ సమావేశంలో మాట్లాడుతూ స్థానిక రామాలయం శెట్టిబలిజిపేట తుఫాన్ బిల్డింగ్ తదితర ప్రాంతాల్లో ఇళ్ల స్థలాలు దరఖాస్తులు వ్రాయడం జరిగిందని పేర్కొంటూ, కార్యక్రమాన్ని ఉద్దేశించి మధు మాట్లాడుతూ గత ఎన్నికల రెండు నెలల ముందు అప్పటి ప్రభుత్వం కొమరగిరి పంట పొలాలను ఎకరం 50 లక్షలు చొప్పున 72 ఎకరాలు 36 కోట్లకు కొనుగోలు చేశారని చాలామందికి ఇళ్ల పట్టాలు మంజూరు మంజూరు చేసి స్థలం చూపించలేదని ఎన్నికల అనంతరం ఆ భూమి పై కొంతమంది భూ కబ్జాదారులు కన్ను పడిందని అయన అన్నారు జనం కోసంమే కొన్న ఆ భూమిని జనం కోసమే ఉపయోగించాలని ఆయన అన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ నాయకత్వంలో సిపిఐ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో భూ పేదలకు ఇళ్ల స్థలాల కోసం భూ పోరాటం చేస్తామని మధు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కే బోడకొండ, పిఠాపురం కార్యదర్శి శాఖ రామకృష్ణ, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి నక్క శ్రీనివాసరావు, రైతు సంఘం నాయకులు మేడిశెట్టి వీరబాబు, రాముడు,బాల నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.



# హుడా లేఅవుట్ ముసుగులో.. భూ కబ్జా...!

నిజం న్యూస్ స్పెషల్ బ్యూరో( విశాఖ ఉమ్మడి జిల్లా):విశాఖపట్నం, అనకాపల్లి జిల్లా, పరవాడ మండలం, దేశపాత్రునిపాలెం గ్రామ రెవిన్యూ పరిధిలో వ్యాపారం చేయాలనుకుంటే కాదేది అనర్హం అంటున్నారు రియల్టర్ లు, దొడ్డి దారిన కోట్లాది రూపాయలు సంపాదించుకునేందుకు (ఎన్టీపిసి) ల్యాండ్ కూడా మింగేశారు. ల్యాండ్ మాఫియా సామ్రాజ్యం మారుమూల ఉన్న గ్రామ ప్రాంతాలకు కూడా విస్తరించింది. వివరాల్లోకి వెళితే, దేశపాత్రునిపాలెం గ్రామ రెవిన్యూ పరిధిలో గల 70-2.70-3 సర్వే నెంబర్లలో భూమి గతంలో ప్రభుత్వ భూమిగా రికార్డులో ఉన్నది. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఆ భూమిని మాజీ సైనికుల జీవనోపాధి కోసం నిబంధనల ప్రకారం మంజూరు చేసియున్నారు. 1999 స%శీ%వత్సర%శీ% లో పరవాడ మండలం లోని దేశపాత్రునిపాలెం గ్రామం ద్వారా వెళ్లే రైల్వే లైన్ కోసం రైల్వే శాఖ కొంత భాగాన్ని కూడా అక్విజేషన్ చేసి ఉన్నారు. అదే సర్వే సర్వే నెంబర్ లో, వైస్సార్సీపీ ప్రభుత్వం ఉడా ల్యాండ్ పూలింగ్ జిఓ ఎంఎస్ నెంబర్ 72 ప్రకారం రైతుల వద్ద నుండి అతుకుబడిన పట్టాలను భూ సేకరణ చేసియున్నారు. భూ సేకరణ నిమిత్తం ఆ భూమిపై హక్కు కలిగి ఉన్న రైతులకు, ఒక ఎకరానికి 900 గజాలు చొప్పున మంజూరు చేస్తూ ఇస్తానని ప్రభుత్వం( ఎల్ పి ఓసి) పట్టాలు ఇచ్చియున్నారు. సదరు భూ సేకరణ లో నష్టపోయిన రైతులకు (ఎన్ టీ పిసి) ల్యాండ్ అక్విజిసియాన్ లో తీసుకున్న భూమిలో (ఎల్పిఓసి)ప్రకారం పట్టాలు ప్రభుత్వ గైడ్లెన్స్ ప్రకారం మంజూరు చేసి ఉన్నారు. కానీ అక్రమ సంపాదన కోసం కొందరు రియల్ ఎస్టేట్ బ్రోకర్లు అధికారులు ఎదుట నిజాలను దాచిపెట్టి లేఔట్లు వేసి విగ్రహాలు జరిపించి కోట్ల రూపాయలు దండుకుంటున్నారు. లేఅవుట్ కి అనుమతి మంజూరు చేయాలంటే, ఆ భూమి పైకి రెవెన్యూ అధికారులు వెళ్లి వాస్తవాలను నివేదిక రూపంలో అందజేయాలి, కానీ కొందరు రెవెన్యూ అధికారులు రియాల్టర్లు మాయలో పడి వాస్తవాలను వక్రీకరించి తప్పుడు నివేదికలు ఇవ్వడంతో, ఇతరులకు కేటాయింపబడిన భూముల్లో కూడా హుడా లేఔట్



ముసుగులో రియల్ ఎస్టేట్లో వెళుతున్నాయి. తప్పుడు నివేదికలతో హుడా ముసుగులో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నటువంటి వారిపై విజిలెన్స్ అధికారులు దృష్టి సారించి చర్య తీసుకోవాల్సిన అవసరం ఉంది ప్రజా సంఘాలు కోరుతున్నారు .

## కుతుకులూరులో శ్రీ పార్వతి సమేత శ్రీ కుటేశ్వర స్వామి ఆలయ విగ్రహ ప్రతిష్ఠ



తూర్పుగోదావరి జిల్లా మార్చి 2 నిజం చెప్తా న్యూస్ అనపర్తి: కుతుకులూరులో శ్రీ పార్వతీ సమేత శ్రీ కుటేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్ని స్వామి వారిని దర్శించుకున్న అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి దంపతులు..అనపర్తి మండలం కుతుకులూరులో శ్రీ పార్వతి సమేత శ్రీ కుటేశ్వర స్వామి ఆలయ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొన్ని స్వామి వారిని దర్శించుకున్న అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మహాలక్ష్మి దంపతులు, జాయింట్ డైరెక్టర్ కర్రి రాంగోపాల్ రెడ్డి దంపతులు, న్యూఢిల్లీ, కుతుకులూరు గ్రామ కూటమి నాయకులు.ఈ కార్యక్రమంలో అనపర్తి నియోజకవర్గ కుతుకులూరు గ్రామ నాయకులు, కుతుకులూరు గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సాధికారిత వారోత్సవాల్లో మహిళలకు ప్రత్యేకంగా యోగ శిక్షణ

**- విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ (ఐపిఎస్)**

నిజం న్యూస్ స్పెషల్ బ్యూరో(విజయనగరం జిల్లా):విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ (ఐపిఎస్) ఆదేశాలతో జిల్లా కేంద్రంలో మహిళా పోలీసు సిబ్బందికి ప్రత్యేకంగా యోగ తరగతులు నిర్వహించారు. మహిళా సాధికారత వారోత్సవాల్లో భాగంగా జిల్లా కేంద్రంలో పోలీసు పరేడ్ గ్రౌండ్లో మహిళా పోలీసు సిబ్బందికి ప్రత్యేకంగా యోగ తరగతులను నిర్వహించినట్లుగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదివారం తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ - యోగ అనేది శరీరానికి, మనస్సుకి, ఆత్మకు శాంతి కలిగించే ప్రాచీనమైన సాధన అని అన్నారు. మహిళలు కుటుంబ బాధ్యతలను, ఉద్యోగ బాధ్యతలను నిర్వహిస్తూ, హార్మోనల్ సవాళ్లను ఎదుర్కొంటారని, వాటిని అధిగమించడానికి యోగ సాధన ఎంతో ఉపయుక్తంగా ఉ ంటుందన్నారు. యోగాతో హార్మోనుల సమతుల్యత సాధించి థైరాయిడ్, ఇతర అనారోగ్య సమస్యలను అధిగమించ వచ్చునన్నారు. యోగాతో మహిళల్లో సహనశక్తి పెరుగుతుందని, ఆందోళన, ఒత్తిడి, నిద్ర సమస్యలు తగ్గి, మానసిక ప్రశాంతత పొందవచ్చునన్నారు.నిరంతరం యోగ సాధన చేయడం వలన మహిళల్లో ఆలోచన శక్తి, ఏకాగ్రత పెరిగి, పనుల్లో మంచి నిర్ణయాలు తీసుకొంటూ, జీవితంలో సమర్ధవంతమైన వ్యక్తులుగా రాణిస్తారన్నారు. ప్రతీరోజూ యోగ సాధన చేయడంతో శారీక, మానసిక ఆనందాన్ని పొందవచ్చునని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ అన్నారు. మహిళా పిఎస్ ఇన్స్పెక్టరు ఈ.నరసింహమూర్తి ఆధ్వర్యంలో యోగ శిక్షకులు మహిళా పోలీసు అధికారులు, సిబ్బందికి ప్రత్యేకంగా యోగ శిక్షణ ఇచ్చారని ఆయన తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో మహిళా పీఎస్ సిఐ ఈ.నరసింహమూర్తి, ఆర్ఐ ఎన్.గోపాల నాయుడు, ఎస్సైలు పద్మావతి, నరసింగరావు, ఎఆర్ఎస్ఐ కే.రమేష్, మహిళా సిబ్బంది పాల్గొన్నారు.

## తేతల రామారెడ్డి మంగయమ్మ వృద్ధాశ్రమంలో భోజనాలు పంపిణీ...




తూర్పుగోదావరి జిల్లా మార్చి 2 నిజం చెప్తా న్యూస్ అనపర్తి::పసలపూడి గ్రామానికి చెందిన నల్లమిల్లి వెంకట రెడ్డి సుజాత దంపతుల కుమారుడు నల్లమిల్లి శ్రీనివాస్ రెడ్డి పుట్టినరోజుసందర్భంగాలిరైజింగ్ హ్యాండ్స్ ఫర్ హెూప్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో అనపర్తి శ్రీ తేతలి రామిరెడ్డి మంగాయామ్మ మహిళ వృద్ధాశ్రమంలో ఉన్న వృద్దులకు ఉదయం మధ్యాహ్నం సాయంత్రం టిఫిన్స్ భోజనాలు స్నేక్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ నల్లమిల్లి ఆదిరెడ్డి, బర్ల సత్యనారాయణ మరియు వారి కుటుంబ సభ్యులు చింతా సతీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పలు వార్డులో ఆకస్మిక పర్యటన చేసిన బాపట్ల మున్సిపల్ కమిషనర్

బాపట్ల (నిజం చెపుతాం)బాపట్ల పురపాలక సంఘ పరిధిలోని పలు వార్డుల నందు ఈ రోజు ఉదయం మునిసిపల్ కమీషనర్ జి.రఘునాథ రెడ్డి పర్యటించారు. వార్డుల నందు పారిశుద్యం గురించి కార్మికులను, అధికారులను అడిగి వివరాలు అడిగి తెలుసుకున్నారు.పారిశుద్యం విషయంలో అలసత్వం వద్దని సూచించారు.గృహ యజమానులు తడి చెత్త, పొడి చెత్త మరియు హానికర వ్యర్థాలుగా వేరు చేసిన తరువాత మాత్రమే పారిశుధ్యకార్మికులకుఅందజేయాలనీ అన్నారు. హెూమ్ కంపోస్టింగ్ గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. ప్లాస్టిక్ నిషేధం పై పట్టణ ప్రజలకు, వ్యాపారస్తులకు అవగాహనా కల్పించాలన్నారు. దుకాణదారులు ప్లాస్టిక్ అమ్మకాలు




జరువకూడదనిఅన్నారు.ప్రజలుగుడ్డ నంచులనుఉపయోగించాలన్నారు.పట్టణంలో నీటి సరఫరా విషయమై కొన్ని ప్రాంతాలానందు స్వయం గా క్షేత్రస్థాయిలో తిరిగి పరిశీలించారు. రోజు వారి సరఫరా విషయంలో ఏమన్నా ఇబ్బందులు ఉన్నవో లేదో ప్రజలనే స్వయంగా అడిగి వివారాలు తెలుసుకున్నారు.జి.బి.సి. రోడ్డు నందు వాతావరణ పరిశీలిన శాల వద్ద నిన్న ఏర్పడిన లీకును,సరిచేసిన దానిని పరిశీలించారు.రాజీవ్ గాంధి కాలనీ హిందూ స్మశాన వాటిక నందు వీధి కుక్కల శస్త్ర చికిత్స ల గదిని పరిశీలించారు. త్వరిత్తగతిన పనులను పూర్తిచేయాలనీ మునిసిపల్ ఇంజనీర్ వారిని ఆదేశించారు. వారివెంట ఇంజనీరింగ్ సిబ్బంది ఉన్నారు

## రామవరంలో శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం పునఃనిర్మాణం

**- సందర్భంగా ఉప ఆలయ శంకస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి దంపతులు.**



అనపర్తి :తూర్పుగోదావరి .జిల్లా మార్చి 2 నిజం చెప్తా న్యూస్ అనపర్తి మండలం రామవరంలో శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం పునఃనిర్మాణం సందర్భంగా ఉప ఆలయ శంకస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మహాలక్ష్మి దంపతులు,ప్రముఖ హైకోర్టు అడ్వకేట్ నల్లమిల్లి శివారెడ్డి సుజాత దంపతులు.ఈ కార్యక్రమంలో రామవరం గ్రామ నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## దోమల నివారణకు మండల గ్రామాల్లో చర్యలు

**- ఈఓపిఆర్డి ఎం ఎస్ ఎన్ రెడ్డి**

నిజం న్యూస్ స్పెషల్ బ్యూరో(కాకినాడ జిల్లా):కాకినాడ జిల్లా, అనపర్తి నియోజకవర్గం, పెదపూడి మండలంలో ఈఓపిఆర్డి గా పనిచేస్తున్న ఎం ఎస్ ఎన్ రెడ్డి గ్రామ అభివృద్ధి కోసం, ప్రజలతో మమేకం అవుతూ తన వంతు భాద్యతను నిర్వర్తిస్తూ సచివాలయం సిబ్బందిని మేల్కొలుపుతూ తన విధిని నిర్వర్తిచడంలో మండలం లోని గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రామేశ్వరం గ్రామంలో దోమల నివారణకు గాను పంచాయతి విస్తరణ అధికారి ఎంఎస్ ఎన్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యదర్శి లక్ష్మి కలిసి ఒక ప్రత్యేకమైన ఫార్మా లా ప్రకారం మాలాదియాన్ నువాన్ ఎబెట్ డీజిల్ పెనాయిల్ ఈ మిశ్రమాలని కలిపి గ్రామంలో పారిశుధ్య సిబ్బందిలో నిపుణులైన వారిచే ఈ మిశ్రమాన్ని విడివిడిగా ఇచ్చి గ్రామంలో ఉన్న ప్రతి డ్రైన్ పైన, కచ్చా డ్రైన్ ల పైన, బోదె కాలువల పైన, గడ్డి ఉన్న ప్రదేశములపైన అన్నింట పిచికారి గ్రామమంతా ఒకేరోజులో చేయించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా పూర్తి స్థాయిలో దోమలు నివారణకు స్థానిక ప్రజల సహకారం కావాలని ఆయన కోరారు. గ్రామాలలో ఎక్కడైనా



దోమలు ఉన్నచో క్రొత్తగా కొన్న పాగింగ్ యంత్రం ద్వారా పాగింగ్ చేస్తామనిపంచాయతీ విస్తరణాధికారి ఎంఎస్ఎన్ రెడ్డి తెలియజేశారు. దోమల నివారణ వలన అనేక వ్యాదులను నివారించవచ్చని తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చినబాబుని ప్లాస్టిక్లతో నిండిపోయి ఉన్న బాదవ కాలువ



పూర్తిగా ఎస్టిమేట్లు వేయించి ఇప్పించాలని తెలిపారని,అందుకు సర్పంచ్ స్పందించి వెంటనే చేయించగలరని చెప్పారన్నారు.ఈ కార్యక్రమం పట్ల రామేశ్వరం గ్రామ ప్రజలందరూ ఆనందం వ్యక్తం చేస్తూ హర్షాతిరేకముల తో అధికారులన అభినందించారన్నారు.

## పందలపాక విద్యార్థినులకు ఐటిసి సంస్థ హైజిన్ ఎడ్యుకేషన్ అవగాహన సదస్సు




నిజం న్యూస్ బిక్కవోలు ప్రతినిధి మార్చి 2తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం పందలపాక శ్రీ పడాల పెద పుల్లారెడ్డి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల నందు శనివారం నాడు ఐటీసీ సంస్థ బాలికలకు ఆరోగ్యం కొరకు హైజిన్ ఎడ్యుకేషన్ పై అవగాహన సదస్సును పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు టీ జయ కృష్ణారెడ్డి అధ్యక్షతన పాఠశాల ఉపాధ్యాయునిలు విజయలక్ష్మి, సుగుణ,లీల ఆధ్వర్యంలో జరిగింది ఈ అవగాహన సదస్సుకుఐటీసీ సంస్థ ప్రతినిధులు హైజిన్ ఎడ్యుకేటర్స్ బాల శ్రీలక్ష్మి , రమ్యశ్రీ లు పాఠశాల 8,9,10 తరగతిలో విద్యార్థినులకు ఆరోగ్యము బాలికలు ఎదుర్కొనే సమస్యలు మరియు తీసుకోవలసిన ఆహార పదార్థాలు పాటించవలసిన నియమాల గురించి సవ్యవరముగా తెలియజేశారు ఈ సందర్భముగా ఉపాధ్యాయుని విజయలక్ష్మి మాట్లాడుతూ బాలికలు ఇలాంటి అవగాహన సదస్సులలో అనుభవజ్ఞులు సూచించే ఆరోగ్య చిట్కాలను పాటించడం వల్ల మనం ఎదుర్కొనే అనేక ఆరోగ్య సమస్యలను ఎదుర్కొన వచ్చిందని తెలిపారు కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

## ఘనంగా కోణాల సత్తిరాజు 75వ జన్మదిన వేడుకలు

నిజం న్యూస్ బిక్కవోలు ప్రతినిధి మార్చి 2 తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం శ్రీ పడాల పెద్ద పుల్లారెడ్డి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల పందలపాక నందు పాఠశాల అభివృద్ధి కమిటీ అధ్యక్షులు శ్రీ కోణాల సత్తిరాజు 75 వ జన్మదిన మహెూత్సవాన్ని విద్యార్థుల మధ్యలో శనివారం ఘనంగా నిర్వహించారు విశ్రాంత ఉపాధ్యాయులైనప్పటికీ పాఠశాల అభివృద్ధికి అహర్నిశలు అవిశ్రాంత ఉపాధ్యాయునిగా శ్రేయోభిలాషిగా తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మధ్య వారధిగా సేవలు అందిస్తూ అందరికీ ఆదర్శప్రాయులైన కోణాల సత్తిరాజు మాస్టారు కి పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థుల సమక్షంలో 75వ పుట్టినరోజు వేడుకలను నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు చీర్ల శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మాస్టారు సేవలు వెలకట్టలేని



మని పాఠశాలకు అహర్నిశలు శ్రమిస్తూ విద్యార్థులకు ఉత్తమ క్రమశిక్షణ అత్యుత్తమ విద్యను అందించాలని కోరికతో అనునిత్యం పాఠశాలకు వస్తూ పాఠశాల బాగోగులను చూసే మాస్టారు ఎక్కడ ఉండడం పందలపాక ఉన్నత పాఠశాల చేసుకున్న అదృష్టమని ఇలాంటి మాస్టారు నూటికోటి కోటికో ఒక్కరని కొనియాడారు కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ ప్రతినిధి కర్రి విరెడ్డి జయకృష్ణారెడ్డి పిడి ద్వారంపూడి యువ రాజారెడ్డి శ్రీనివాసుల రెడ్డి అంజనీ కుమార్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు కమిటీ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# పడాల రాముకీ పుట్టినరోజుశు భాకాంక్షలు తెలిపిన వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్



నిజం న్యూస్ బిక్కవోలు ప్రతినిధి మార్చ్ 2 బిక్కవోలు మండలం కొమరిపాలెంలో మాజీ జడ్పీటీసీ,రాష్ట్ర సర్పంచుల సమైక్య సంఘం మాజీ అధ్యక్షులు పడాల వెంకటరామారెడ్డి (పడాల రాము ) జన్మదిన వేడుకలలు శుక్రవారం ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు ఈ వేడుకల్లో బిక్కవోలు వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ప్రెస్ క్లబ్ సభ్యులు యూనియన్ అధ్యక్షులు అశోక్ పాల్గొన్ని ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా అశోక మాట్లాడుతూ జర్నలిస్ట్ లుకు ఎంతో సహాయ సహకారాలు అందిస్తూ ఆయన జెడ్ పి టీసీ గా ఉన్నప్పుడు నుండి జర్నలిస్ట్ లుకు పడాల వెంకటరామారెడ్డి ఎంతో సహకరించే వారిని జర్నలిస్ట్ సమస్య లు పట్ల ఆయన స్పందించే విధానం చాలా గొప్పది అని ఈ రోజు బిక్కవోలు వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ప్రెస్ క్లబ్ నుండి తమ సభ్యులుతో ఈ పుట్టినరోజు వేడుకలలో ఆయన కు శుభాకాంక్షలు తెలియచేయ్యడం చాలా సంతోషంగాఉందని అశోక్ అన్నారు.ఈ కార్యక్రమం లో యూనియన్ సభ్యులు విజయ్, గంగాధర్, ప్రసాద్, శివ, విజయ కుమార్ రెడ్డి, రాఘవ రెడ్డి, రమేష్,తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తిలో ముఖ్యమంత్రి కి ఘన స్వాగతం...

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో 02 (నిజం చెపుతాం)శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కృప అందరిపై ఉండాలి.రు.1కోటితో దేవాలయ అభివృద్ధికి భూమి పూజశ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కృపతో రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని భగవంతుని ప్రార్థించినట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి యనుముల రేవంత్ రెడ్డి తెలిపారు. ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమానికి హాజరైన ముఖ్యమంత్రి శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయానికి విచ్చేసిన సందర్భంగా ముఖ్యమంత్రి తో పాటు వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి, నాగర్ కర్నూలు ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యేలు మేఘారెడ్డి, మధుసూదన్ రెడ్డి, వాకిటి శ్రీహరి దేవాలయానికి రాగా మంగళ వాయిద్యాలతో వారికి ఆలయ అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. అంతకుముందు రూ. 1కోటి నిధులతో దేవాలయ అభివృద్ధికి ముఖ్యమంత్రి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం దేవాలయంలో ముఖ్యమంత్రి కి ఆలయ అర్చకులు గోత్రనామాలతో అర్చనలు నిర్వహించి



స్వామివారి శేష వస్త్రంతో పాటు స్వామి వారి చిత్రపటాన్ని అందజేసి ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలను ఘనంగా సన్మానించి వేద ఆశీర్వచనం చేశారు. ఈ సందర్భంగా దేవాలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ముఖ్యమంత్రి తెలిపారు. రూ.1 కోటితో అభివృద్ధి పనులు చేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగు చర్యలు తీసుకుంటామని



ఇంకా అవసరం ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ముఖ్యమంత్రి అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒబేదుల్లా కొత్వాల్, సాయి చరణ్ రెడ్డి, శివసేనారెడ్డి, డిసిసిబి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి నియోజకవర్గ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ప్రశాంతంగా ముగిసిన ముఖ్యమంత్రి పర్యటన

## - జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో 02 (నిజం చెపుతాం)రేవంత్ రెడ్డి బాల్యమంతా వనపర్తి జిల్లా కేంద్రంతో ముడిపడి ఉన్నందున ఈ ప్రాంత ప్రజల్లో ప్రత్యేక అభిమానం ఉంది. ప్రభుత్వ ఏర్పాటు తర్వాత ముఖ్యమంత్రి హెూదాలో తొలిసారి వనపర్తిలో పర్యటిస్తున్నందున పోలీసులు గట్టిభద్రతా చర్యలు తీనుకున్నారు. వనపర్తి జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల,ఉన్నత పాఠశాలలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో భారీ బహిరంగ సభ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ పర్యవేక్షణలో ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో సీఎం పర్యటన ప్రశాంతంగా ముగిసిందని ఎస్పీ అన్నారు.సిఎం పర్యటన విజయవంతంగా బందోబస్తు నిర్వహించిన ప్రతి పోలీసు అధికారికి, సిబ్బందిని వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందించారు.

# ఇందిరమ్మ మైనార్టీ మహిళా శక్తి పథకం,రేవంతన్న భరోసా ప్రారంభించిన ముఖ్యమంత్రి





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో 02 (నిజం చెపుతాం) ఇందిరమ్మ మైనార్టీ మహిళా శక్తి పథకం,రేవంతన్న భరోసా పథకాన్ని వనపర్తి జిల్లాలో ఆదివారం ప్రారంభించారు.వనపర్తి జిల్లా కేంద్రంలో వివిధ శంకుస్థాపన, ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొనే నిమిత్తం వచ్చిన రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన స్టాల్ లను సందర్శించారు. రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ ద్వారా 50 మంది క్రిస్టియన్, ముస్లిం, మైనార్టీ వర్గాల మహిళలకు కుట్టు మిషన్ లు పంపిణీ చేసారుఇందిరమ్మ మైనార్టీ మహిళా శక్తి పథకం,రేవంతన్న భరోసా. పథకాలను వనపర్తి జిల్లా నుండి లాంఛనంగా ప్రారంభించారు. ఎన్నికల కోడ్ లేని జిల్లాల్లో మొదటగా కుట్టుమిషన్లు పంపిణీ చేస్తారు. ఈ పథకం కింద రాష్ట్రంలో రూ. 36.64 కోట్ల నిధులతో 42,230 మంది మైనారిటీ మహిళలకు స్వయం ఉపాధి కొరకు కుట్టు మిషన్లు ఇవ్వనున్నారు. మొదటి విడతగా 10,490 మంది మైనార్టీ వర్గాలకు చెందిన మహిళలకు కుట్టు మిషన్ లు పంపిణీ చేయనున్నారుజాబ్ మేళా లో ఎంపికైన వారికి ఉద్యోగ నియామక ఉత్తర్వుల పంపిణీ.మార్చి 1 వ తేదీన వనపర్తి జిల్లా కేంద్రంలో జిల్లా ఉపాధి కల్పన శిక్షణా శాఖ ద్వారా నాగర్ కర్నూలు ఎం.పి మల్లు రవి, వనపర్తి ఎం.ఎల్. ఏ.తూ డి మేఘా రెడ్డి ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించారు.జాబ్ మేళాలో ఎంపికైన కొంతమంది యువతీ, యువకులకు లాంఛనంగా ఉద్యోగ నియామక ఉత్తర్వులు ముఖ్య మంత్రి ఎ.రేవంత్ రెడ్డి అంద చేశారు.మార్చి ఒకటిన నిర్వహించిన జాబ్ మేళా లో 39 కంపెనీ లు పాల్గొన గా 572 మంది నిరుద్యోగులు హాజరయ్యారు. ఇందులో 154 మందిని షార్ట్ లిస్ట్ చేయగా 95 మంది వివిధ కంపెనీలకు ఎంపిక అయ్యారు.ఎస్.హెచ్.జి లకు బ్యాంక్ లింకేజి కింద 1001 కోట్ల రూపాయల చెక్కు పంపిణీ.ఎస్.హెచ్.జి.బ్యాంక్ లింకేజీ కింద జిల్లా గ్రామీణాభివృద్ధి, మెప్మా నాగర్ కర్నూలు, వనపర్తి, జోగులాంబ గద్వాల జిల్లాల మహిళా సంఘాలకు బ్యాంకు రుణాల చెక్కును అందించారు.ఎస్.సి., ఎస్టీ కార్పొరేషన్, బి.సి.కార్పొరేషన్ ద్వారా ఆర్థిక తోడ్పాటు కింద స్వయం ఉపాధి యూనిట్ ఏర్పాటుకు సబ్సిడీ తో చెక్కులు ఒక్కొక్క కార్పొరేషన్ ద్వారా 5 మందికి మొత్తం 15 మంది లబ్ధి దారులకు ముఖ్య మంత్రి చెక్కులు పంపిణీ చేశారు.యూనియన్ బ్యాంక్ రెండు కొత్త బ్రాంచీలు ప్రారంభించిన సి.ఎం. ముఖ్యమంత్రి స్వగ్రామము అచ్చంపేట నియోజకవర్గం లోని కొండా రెడ్డి పల్లి, వనపర్తి జిల్లా కలెక్టరేట్(ఐ డి ఓ సి)లో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి బ్రాంచ్లను రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి వర్చు వల్ గా ప్రారంభించారు ఈ సందర్భంగా యూనియన్ బ్యాంక్ ద్వారా పిఎమ్ఈజీపి ముద్ర,సూక్ష్మ, చిన్న మధ్య తరహా పరిశ్రమలకు,ఎస్.హెచ్.జి.లకు 210 కోట్ల చెక్కు పంపిణీ చేశారుఎస్.బి. ఐ బ్యాంక్ ద్వారా వ్యవసాయం, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, గృహ నిర్మాణం వాహన, వ్యక్తిగత రుణ వితరణ రుణాలు వనపర్తి , జోగులాంబగద్వాల, నాగర్ కర్నూల్ జిల్లాలకు డిసెంబర్ 1, 2024 నుండి ఫిబ్రవరి 22 వరకు 275 కోట్ల 52 లక్షల రూ. ల చెక్కును రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పంపిణీ చేశారు.డి.సి.సి.బి ద్వారా వ్యవసాయ, గొర్రెలు, డైరీ యూనిట్ లకు 202 కోట్ల రూ. ల చెక్కు, %ఐణఖీజ% ద్వారా 35 కోట్ల రూ.లు చెక్కు తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ద్వారా హర్వెస్టర్ లు, రైస్ మిల్లు లు, బెకరీ, డైరీ యూనిట్ ల లబ్దిదారులకు 150 కోట్ల 80 లక్షల చెక్కు పంపిణీ చేశారు.ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ ద్వారా ఎస్ఎస్ఎంఈ, స్వయం సహాయక మహిళా బృందాలకు రూ. 80 కోట్ల రూపాయల చెక్కును అందజేశారు.రాష్ట్ర ముఖ్యమంత్రి తో పాటు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు,రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక,సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు,రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ(సీతక్క), నాగర్ కర్నూల్ ఎం.పి.మల్లు రవి,రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఒబె దుల్లా కొత్వాల్,వనపర్తి ఎం.ఎల్. ఏ తూడి మేఘా రెడ్డి,దేవరకద్ర ఎం.ఎల్. ఏ జి.మధు సూదన్ రెడ్డి, షాద్ నగర్ ఎం.ఎల్. ఏ వీర్లపల్లి శంకర్,రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎ.శాంతి కుమారి,రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ డైరెక్టర్ యాస్మిన్ భాషా,రాష్ట్ర మైనార్టీ ఆర్థిక సంస్థ వి.సి.అండ్ ఎం.డి.కాంతి వెస్లీ, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి,డి.సి.సి.బి చైర్మన్ విష్ణు వర్ధన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# నాగర్ కర్నూల్ జిల్లాల్లో మహనీయుల జయంతుల జాతరను నిర్వహిస్తాం - బిఎస్పీ



నాగర్ కర్నూల్ రిపోర్టర్ 02 (నిజం చెపుతాం )బహుజన్ సమాజ్ పార్టీ(బిఎస్పీ) ఆఫీస్ లో, బిఎస్పీ పార్టీ జిల్లా ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఇ సమావేశంలో మహనీయులు మాన్యవర్ కాన్షీరాం, మహాత్మా జ్యోతిబా ఫూలే, డా. బాబాసాహెబ్ అంబేద్కర్ గార్ల రానున్న జయంతి కార్యక్రమాల గురించి చర్చించుకోవడం జరిగింది. మార్చ్ 15న బాంసేఫ్ , డి ఎస్ -4, బిఎస్పీ పార్టీ వ్యవస్థాపకులు మాన్యవర్ కాన్షీరాం గారి 91వ జయంతి, భారత దేశ సాంఘిక విప్లవ కారులు - మహాత్మా బిరుదు అంకితులు మహాత్మా జ్యోతిభా ఫూలే.198వ జయంతి, భారత రత్న - భారత రాజ్యాంగం నిర్మాత బాబాసాహెబ్ డా అంబేద్కర్ గారి 134వ జయంతులను ఏప్రిల్ మాసంలో జిల్లా కేంద్రంలో పెద్దఎత్తున్న జరపాలనీ ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకోవడం జరిగింది. కలిసి వచ్చే పక్షాలను అన్నింటినీ కలుపుకుని జాతర కార్యక్రమాలను చేపడుతామని వివరించారు. బహుజన మైనారటి ద్వారానే బహుజనులకు అనగా బీసీ , ఎస్ టి , ఎస్ సి,మైనారిటీ మరియు అన్ని కులాల, మతాల పేద ప్రజలకు రాజ్యాధికారం సిద్ధిస్తుందని పేర్కొన్నారు. ఆధిపత్య పార్టీల్లో బహుజనులకు తరతరాలుగా అన్యాయం జరుగుతుందని తెలిపారు. బహుజన రాజ్యాధికారం ద్వారానే బహుజన కులాలకు ఆర్థిక, రాజకీయ, సామాజిక సమానత్వం లభిస్తుందని అన్నారు. రాబోయే రోజుల్లో బహుజనులు రాష్ట్రాన్ని, దేశాన్ని పాలించే విధంగా రాజకీయాలు చేయాలని దానికి బిఎస్పీ మూల కేంద్రంగా ఉంటుందని పిలుపునిచ్చారు. ఇ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంతటి నాగన్న, రాష్ట్ర ఈసీ కమిటీ మెంబర్ ధనుంజయ్, జిల్లా ఇంచార్జ్ లు బీసమోళ్ళ యోసేఫ్, పృథ్వీరాజ్,జిల్లా అధ్యక్షులు బోనాసి రాంచందర్ అడ్వకేట్, నాగర్ కర్నూల్, అచ్చంపేట్ అసెంబ్లీ ఇంచార్జ్ కొత్తపల్లి కుమార్, కృపానందం, నాగర్ కర్నూల్, కొల

# చిన్ననాటి స్నేహితుడు సీఎంగా వచ్చాడు...





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో 02 (నిజం చెపుతాం) తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గౌరవ శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి వనపర్తి పట్టణానికి వచ్చిన సందర్భంగా వారి ఆత్మీయ మిత్రుల అపూర్వ కలయిక కార్యక్రమానికి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు మిత్రులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవ శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు వనపర్తి పట్టణానికి వచ్చిన సందర్భంగా వనపర్తి లో 8వ క్లాసు నుంచి ఇంటర్ వరకు చదువుకున్న సీఎం రేవంత్ రెడ్డి గారు ఆదివారం సీఎం హెూదాలో వనపర్తి కి వచ్చిన సందర్భంగా వనపర్తి ఎమ్మెల్యే గౌరవ తూడి మేఘా రెడ్డి తో కలిసి ఆనాటి చదువుకున్న స్నేహితులను కలవడం జరిగింది చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు స్నేహితులతో కలిసి భోజనం చేయడం జరిగింది చిన్ననాటి స్నేహితుల తో కాసేపు సరదాగా గడిపారు స్నేహితులను కలవడం నాకు ఎంతో సంతోషంగా ఉంది వనపర్తి పట్టణంలో నేను చదువుకొని ఈనాడు తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి గా అయ్యాను నాకు ఎంతో సంతోషంగా ఉంది తనతో పాటు చదువుకున్న మిత్రులను కలిసి చిన్ననాటి తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు స్నేహానికి విలువ కట్టలేము అదే స్నేహమంటే.

## ఉద్యోగ విరమణ సన్మాన సభ



బోనకల్, మార్చి 2.నిజం చెవుతా%శీ%:బోనకల్ మండల పరిధిలో గత కొన్ని ఏళ్లుగా రెవిన్యూ సిబ్బందికి సేవలు అందిస్తున్నతాళ్లూరి పుల్లయ్య ఉద్యోగ విరమణ సన్మాన సభలో. ముందుగా పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపిన మాజీ సర్పంచ్ మందడపు తిరుమలరావు అనంతరం పుల్లయ్య రెవిన్యూ పరంగా గ్రామానికి చేసిన సేవలను కొనియాడారు. తనతో పుల్లయ్య కి ఉన్న అనుభందాన్ని గుర్తు చేస్తూ,, పుల్లయ్య శేష జీవితం నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుతూ వారికీ వారి కుటుంబానికి ఈసందర్బంగా శుభాకాంక్షలు తెలియచేసారు... ఈకార్యక్రమంలో తోట ప్రసాద్, బెజవాడ,చింతపట్ల నరేష్, పుల్లారావు, సుందర్, ఎం టి ఆర్ యూత్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు..

## ముఖ్యమంత్రిని సన్మానించిన మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మార్చ్ 02 (నిజం చెపుతాం) తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వనపర్తి పూర్వపు విద్యార్థి ఏనుముల రేవంత్ రెడ్డి ఆదివారం వనపర్తి నియోజకవర్గం లో వెయ్యి కోట్ల రూపాయల నిధులతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసే కార్యక్రమంలో భాగంగా వచ్చిన ముఖ్యమంత్రిని వనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు శ్రీనివాస్ గౌడ్ శాలువతో ఘనంగా సన్మానించారు, వనపర్తి జిల్లా కేంద్రంలో శంకుస్థాపనలు చేసిన అనంతరం వనపర్తి పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల లో 8వ తరగతి నుంచి పదవ తరగతి వరకు 1981 నుంచి 83 వరకు ఆ తర్వాత 1984 నుంచి 85 వరకు ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో బైపీసీ ఇంటర్మీడియట్ విద్యను అభ్యసించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాకతో ఆనాటి చిన్ననాటి మిత్రులు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు, ఆనాటి పూర్వపు విద్యార్థులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా కలుసుకొని ఆప్యాయంగా పలకరిస్తూ అలాయ్ బలై చేసుకున్నారు, అనంతరం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు శ్రీనివాస్ గౌడ్ ముఖ్యమంత్రికి అభినందనలు తెలియజేశారు, సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ నల్లమల్ల పులిబిడ్డ వెనుకబడ్డ పాలమూరు జిల్లా కు రేవంత్ రెడ్డి అచ్చంపేట నియోజకవర్గం లోని కొండారెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఆయన విద్యాభ్యాసం వనపర్తి లో జరిగిందని నేడు వనపర్తి లో విద్యను అభ్యసించిన ఆయన ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా తిరిగి వనపర్తి నియోజకవర్గం వర్గానికి మొట్టమొదటిసారిగా రావడం ఈ ప్రాంత ప్రజలు విద్యార్థులు ఆనందోత్సవాలతో అందరి కళ్ళలో ఆనందం కనిపిస్తుందని అన్నారు, అభివృద్ధి ప్రదాతగా ప్రజాపాలన పేరుతోన ఈ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో ముందుకు నడిపిస్తున్నాడని రాష్ట్రం అన్ని కష్టాల్లో ఉన్న ఇచ్చిన హామీ ప్రకారం అన్ని హామీలను అమలు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమంగా ముందుకు సాగుతుందని



శ్రీనివాస్ గౌడ్ అన్నారు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నంతకాలం ఈ రాష్ట్రం సుభిక్షంగా సురక్షితంగా ఈ రాష్ట్ర ప్రజలు జీవించాలని ఆయన ఆకాంక్షించారు,

## ప్రజా సమస్యలపై మంత్రి పొంగులేటికి వినతి పత్రం అందజేసిన ఎన్ఆర్ఐ సెల్ కన్వీనర్ యల్మారెడ్డి నరేందర్ రెడ్డి



తిరుమలాయపాలెం మార్చి 2 నిజం చెబుతాం న్యూస్,, తిరుమలాయపాలెం మండల సమస్యలపై మంత్రికి వినతి పత్రం అందజేసిన కాంగ్రెస్ పార్టీ ఎన్నారై సెల్ కన్వీన ర్ యల్మరెడ్డి నరేందర్ రెడ్డి తిరుమలాయపాలెం మన తెలంగాణ విదేశీ పర్యటనలో ఉన్న రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ ఎన్నారై సెల్ కన్వీనర్ యల్మరెడ్డి నరేందర్ రెడ్డి ఆదివారం అమెరికాలో మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా మండలంలో ప్రభుత్వ ఆసుపత్రిని మరింతగా అభివృద్ధి చేయించాలని అదేవిధంగా ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ గృహం మంజూరు చేయాలని మండలంలో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించాలని ఆయన కోరినట్లు తెలిపారు సానుకూలంగా స్పందించిన మంత్రి పొంగలిటి శ్రీనివాస్ రెడ్డి తప్పకుండా తిరుమలాయపాలెం మండల అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు

## ఆదివాసీ తెగల సాంస్కృతిక పునరుద్ధరణ కోసం "ఆదివాసీ ధార్మిక పరిషత్ " ఏర్పాటుకు మంత్రి సీతక్కకు వినతిపత్రం అందజేత

**- సానుకూలంగా స్పందించిన అది ఆదివాసీ ఆడబిడ్డ మంత్రి సీతక్క**
**- డిప్యూటీ సీఎం, సిఎం దృష్టికి తీసుకెళ్తానని హామీ**
**- ఆదివాసి 9 తెగల సమన్వయకర్త చుంచు రామకృష్ణ**





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి మార్చి 2 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాజీ ఎంపీ సోయం బాపురావు, మాజీ శాసనసభ్యులు ఆత్రం సక్కు, ఆదివాసీ 9 తెగల సమన్వయకర్త, కోయ పున్నెం ధర్మ ప్రచారక్ చుంచు రామకృష్ణ, ఆదివాసీ మహిళా శక్తి నాయకురాలు ఈక సులోచన ఆదివారం నాడు హైదరాబాద్ లోని పంచాయతీ రాజ్ , స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ను వారి నివాసంలో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా చుంచు రామకృష్ణ మాట్లాడుతూ...5వ షెడ్యూల్ ప్రాంతంలో ఆదివాసీ వర్గాలను ఇతర మతాలకు వేగంగా మార్చడాన్ని ఆపగల అతి పురాతన ఆదివాసీ సంస్కృతి, ఆచారాలు మరియు సంప్రదాయాలను రక్షించడానికి ఆదివాసీ ధార్మిక పరిషత్ ఏర్పాటే మార్గమని, తద్వారా సంస్కృతి పరిరక్షణ తో పాటు ఏజెన్సీ లో ట్రైబల్ టూరిజం పెరుగుతుందని వివరించారు. ఆదివాసీలు సహజంగానే వారి స్వంత ఆచారాలతో దేవతలను పూజిస్తారని, "ఆదివాసీ ధార్మిక పరిషత్" ఏర్పాటు 5వ షెడ్యూల్ ప్రాంతంలోని ఆదివాసీ వర్గాల పెద్దలతో ప్రకృతి దేవత ప్రార్థనా పద్ధతులను మెరుగుపరుస్తుందని, ఏజెన్సీ ప్రాంతాలలో ఇతర మతాలను నిలిపివేస్తుందని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో "ఆదివాసీ ధార్మిక పరిషత్" ప్రతిపాదన జాతీయ స్థాయిలో "ఆదివాసీ ధార్మిక పరిషత్" ఏర్పాటుకు ఒక రోల్ మోడల్‌గా ఉంటుందని మరియు దేశవ్యాప్తంగా 12 కోట్ల మంది ఆదివాసీలు వారి దేవత గుర్తింపు మరియు వారి పురాతన ఆచార ఆరాధన పద్ధతులకు గర్వపడతారని తెలిపారు. "ఆదివాసీ ధార్మిక పరిషత్" ఏర్పాటు మరియు శాసనసభ హోదా కోసం, ఆదివాసీ దేవాలయాలు మరియు జాతరలను రాష్ట్ర ఎండోమెంట్ శాఖ నియంత్రణలో నుండి తొలగించాలని అన్నారు.సమ్మక్క హౌ సారలమ్మ జాతర, ములుగు(జిల్లా)లోని మేడారం (పూర్వపు వరంగల్) తెలంగాణలో ఇది ఆసియాలోనే అతిపెద్ద ఆదివాసీ గిరిజన పండుగ అని భక్తులు ప్రతి ప్రత్యామ్నాయ సంవత్సరం ఫిబ్రవరి నెలలో ఏటూరునాగారం రిజర్వ్ ఫారెస్ట్‌లోని ఇంటీరియర్ ఏజెన్సీకి సుమారు 1 కోటి మంది భక్తులు తరలివస్తారని,ఈ ఆధ్యాత్మిక ప్రదేశంలోనే "ఆదివాసి ధార్మిక పరిషత్" ప్రధాన కార్యాలయం ఏర్పాటు చేయాలని సూచించారు..తెలంగాణ రాష్ట్రంలోహౌ "ఆదివాసి ధార్మిక పరిషత్" సభ్యులుగా 9 ఆదివాసీ తెగల ప్రతినిధులతో ఏర్పాటు చేయాలని ( కోయ, గోండ్, కోలం, పర్ధన్, అంధ్,తోటి నాయక్‌పోడ్, చెంచు, కొండ రెడ్డి)"ఆదివాసీ ధార్మిక పరిషత్"లో ఆదిలాబాద్‌లోని కేస్లాపూర్హౌ నాగోబా, ఆదిలాబాద్‌లోని కోటపరంధోలే జంగుబాయి,హౌచ్చ కోట లోని అదెల్లి పోచవ్వ రాజరాజేశ్వర స్వామి ,చింతూరులోని నాయక్‌పోడ్‌ల లక్ష్మీదేవర, ఖమ్మం, నిర్మల్‌లోని భీమన్న,గట్టమ్మ చెంచుల బైరపూర్‌లోని భ్రమరాంబ, సలేశ్వరం లింగమయ్య క్షేత్రాలలో పాటు ఆదిలాబాద్‌లోని పాట్నాపూర్ పూలాజీ బాబా మందిరం, వరంగల్‌లోని గుంజేడు ముసలమ్మ మరియు ఆదివాసీ కొయత్తూరు తెగకు చెందిన వారి ఇంటిపేరు గలవారు పూర్వ వరంగల్ మరియు ఖమ్మం జిల్లాలలో నిర్వహించే చుంచ బాలకుమారుడు, దనసరి వారి చిక్కెల్పు (పమిడి పడగ) , పర్శిక వారి పగిడిద్దరాజు, కల్తీ వారి గాదెరాజు, పెనకకు చెందిన పగిడిద్దరాజు, సనపకు చెందిన గోవిందరాజులు. జోగ వారి లక్ష్మీదేవి, కుర్సం వారి ఉరియ మారో, రేగా వారు పిడగ రాజు, కోర్సా యొక్క దండిమారి, ఒజ్జ వాటి బంగారు వజ్జయ్య, తుర్స, సువర్ణపాక వారి నాగులమ్మ మొదలైనవి ఉన్నాయి అని అన్నారు. 5వ షెడ్యూల్ ఇంటీరియర్ ఏజెన్సీ అంతటా విస్తరించిన ప్రకృతి దేవతల క్షేత్రాలను అభివృద్ధి చేయడానికి మరియు గిరిజన ఆచారాలు మరియు సంప్రదాయాల ప్రకారం ఆధ్యాత్మిక పద్ధతులను ప్రోత్సహించడానికి "ఆదివాసి ధార్మిక పరిషత్" అన్ని ఆదివాసీ తెగలకు చెందిన కార్యనిర్వాహక సభ్యులతో ఏర్పాటు చేయాలని రిటైర్డ్ ఉద్యోగులు మరియు ఆదివాసీల ఆచారాలు మరియు సంప్రదాయాలను ఆచరించే వర్గాల పెద్దల సలహాలు, సూచనలతో అన్ని జాతరలను, పండగలను నిర్వహించాలని విజ్ఞప్తి చేశామన్నారు.ఆదివాసీ పూజారులు (పురుషులు %ం% మహిళలు ఇద్దరూ) మరియు ఆదివాసీ గ్రామ పెద్దలు (సర్మేడి, పటేల్, దొర, వద్దే,కటోడా) కోసం గౌరవ వేతనం ప్రకటిస్తూ "ఆదివాసీ ధార్మిక పరిషత్" ఏర్పాటు చేయాలని కోరారు.హౌఆదివాసీ ధార్మిక పరిషత్" సృష్టి ద్వారా ఏజెన్సీలో ఆదివాసీ దేవత స్థానాలను అభివృద్ధి చేయడమే కాకుండా 5వ షెడ్యూల్ ఏజెన్సీలో ట్రైబల్ టూరిజాన్ని కూడా ప్రోత్సహిస్తుందని, ఇది నిరుద్యోగ గిరిజన వర్గాలు, యువజన సహకార సంఘాలకు ఆర్థిక వనరుగా ఉంటుందని మరియు 5వ షెడ్యూల్ ఏజెన్సీ ప్రాంతాలలో వామపక్ష భావజాలం నుండి ఆదివాసీ యువత దూరం కావడానికి కూడా ఉపయోగపడుతుందని తెలియజేశారు.ఆదివాసీలు ఈ దేశ "మూల్ నివాసీలు" మరియు ప్రకృతి దేవత యొక్క మొదటి "పూజారులు" అని అన్ని మానవ శాస్త్రవేత్తలు, మేధావులు మరియు రాజకీయ నాయకులు అంగీకరిస్తున్నారని తెలిపారు.భవిష్యత్తులో భారతదేశంలోని ప్రతి పౌరుడు కూడా అన్ని రంగాలలో వ్యక్తిగత అభివృద్ధి కోసం శాంతి మరియు సౌహార్దంతో అన్ని సమాజాలను మనుగడ సాగించడానికి దయచేసి ఆదివాసీలను రక్షించండి మరియు దేశం కోసం వారి సంస్కృతి, ఆచారాలు మరియు సంప్రదాయాలను రక్షించండి అని అన్నారు..ఈ రోజు వినతి పత్రం ఇచ్చిన వారిలో సోయం బాబూరావు మాజీ ఎంపీ, ఆత్రం సక్కు మాజీ శాసనసభ్యులు, ఆదివాసి 9 తెగల సమన్వయకర్త చుంచు రామకృష్ణ , ఆదివాసీ మహిళా శక్తి నాయకురాలు ఈక సులోచన తదితరులు పాల్గొన్నారు.

## భాగ్యనగర్ తండా అభివృద్ధి సంక్షేమంపై ఆరా తీస్తున్న వైరా శాసనసభ్యులు రాందాస్ నాయక్



మార్చి 2 నిజం చెపుతాం న్యూస్ వైరా ప్రతినిధివైరా నియోజకవర్గ పరిధిలోని కారేపల్లి పర్యటనలో భాగంగా వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ భాగ్యనగర్ తండా గ్రామపంచాయతీ అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాల గురించి యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గుగులోత్ హర్ష నాయక్ తోచర్చించారుఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి గుగులోత్ రాజేష్ నాయక్,యువజన కాంగ్రెస్ మండల కార్యదర్శి లావుడియా రాజ్ కుమార్ ఎన్ఎస్ యుఐ మండల అధ్యక్షుడు నునావత్ సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక పై చర్యలు లేవా...

**- ఓ పక్క రాత్రి, మరో పక్క పగలు జోరుగా కొనసాగుతున్న ఇసుక మాఫియా**
**- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పిన ఆగని ఇసుక మాఫియా**





పాలేరు మార్చి 2 నిజం చెపుతాం న్యూస్,,ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం హైదరాసాయిపేట, పడమర తండా, కాకరవాయి, ముజాహిద్ పురం, ఆపిన ఆగని మాఫియా, ఒక్కడేమో సిసి రోడ్ల వంక , మరొక్కడు అధికారులు తెలుసు నాకు, ఇంకొకడేమో పార్టీని బలంగా పెట్టుకొని దర్జాగా పాలేరు వాగులో నుండి, తవ్వకాలు, మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, చెప్పిన ఆగని ఇసుక మాఫియా, వారికి ధైర్యం ఏ నాయకుడు, వారి వెనకాల ఎవరున్నారు, పగలు రాత్రి తేడా లేకుండా, విచ్చలవిడిగా నడుస్తున్న, అధికారులు చూసి చూడనట్టు వెళ్తున్నారా, తిరుమలాయపాలెం మండలంలో ఏం జరుగుతుంది, ఇసుక మాఫియా ఎవరెవరు ఉన్నారు, ఇసుక మాఫియాకు వారితో సంబంధం ఏంటి, ఓ పక్క పాలేరు వాగులో నీళ్లు లేక తల్లడిస్తున్న రైతులు, మరోపక్క ఇసుక మాఫియా జోరుగా కొనసాగుతుంది, ఎవరికి చెప్పాలి ఏమని చెప్పాలి అంటున్నా రైతులు, అసలు ఇసుక మాఫియా పై చర్యలు ఉన్నాయా లేవా, హైదరా సాయి పేట పాలేరు వాగులో నుండి, ఒక్క రోజుకి 100 ట్రిప్పుల ఇసుక బయటకు తరలిస్తుంటే, వారికి అధికారులు పర్మిషన్ ఇచ్చారా, అసలు ఆ వాగు నుండి ఇసుక, నడుస్తుంటే, అధికారులకు కనిపించట్లేదా, పట్టుకుంటారు వదిలేస్తారు, ఒక ట్రాక్టర్ కు, కాగితాలు ఉండవు, డ్రైవర్ కి లైసెన్సులు ఉండవు, ఇష్ట రాజ్యాంగ వెళ్తా ఉంటారు, వారిపై చర్యలు, తీసుకోవాలని, అధికారులను కోరుతున్న, కాకరవాయి, ముజాహిద్ పురం, హైదరాసాయిపేట, పడమర తండా, రైతులు, రాత్రిపూట పడమర తండా నుండి, వారి దందా జోరుగా కొనసాగుతుంది, పోయేటోడు పోతుంది వచ్చే లోడు వస్తుంది, దొరుకుతినేమో స్టేషన్ కి లేదా షైరవులు, సారు చెప్పాడు వదిలేయండి,తెల్లవారుజామున మొదలుకొని, రాత్రి సమయంలో కూడా, ఆగని మాఫియా కాకరవాయి ముజాహిద్ పురం

## వివాహ వేడుకలో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించిన లేళ్ళ వెంకటరెడ్డి



మార్చి 2 (నిజం చెపుతాం న్యూస్): వైరా ప్రతినిధివైరా నియోజకవర్గ పరిధిలోని జూలూరుపాడు మండల పాపకొల్లు గ్రామంలో (కడియాల సత్యనారాయణ- చిలకమ్మ)దంపతుల కుమారుడు(దినేష్-నిఖిత) వివాహ వేడుక పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించిన ఉమ్మడి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు లేళ్ల వెంకట్ రెడ్డికార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు,మండల నాయకులు, కార్యకర్తలు,అభిమానులు, పెద్దలు,తదితరులు పాల్గొన్నారు.

## జూలూరుపాడు మండలంలో నూతన పెట్రోల్ బంకును ప్రారంభించిన వైరా శాసనసభ్యులు రాందాస్ నాయక్

మార్చి 2 (నిజం చెపుతాం న్యూస్): వైరా ప్రతినిధిఈరోజు వైరా నియోజకవర్గ పరిధిలోని జూలూరుపాడు మండల కేంద్రం నందు నూతన పెట్రోల్ బంక్ ప్రారంభించిన వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు,మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.





# వరంగల్ చిరకాల కోరికను నెరవేర్చిన ప్రధాని మోడీజీ

**- సూర్యాపేట జిల్లా బిజెపి డిస్టిక్ కౌన్సిల్ మెంబర్ కత్తులనరేష్**



తుంగతుర్తి మార్చి2 నిజం చెపుతాంతెలంగాణ రాష్ట్రం లోని వరంగల్ జిల్లా లోని మామునూరు కు కేంద్ర ప్రభుత్వం ఎయిర్పోర్ట్ ఏర్పాటు కోసం రెండు వందల ఐదు కోట్ల రూపాయలు కేటాయించడం పై బిజెపి సూర్యాపేట డిస్ట్రిక్ట్ కౌన్సిల్ మెంబర్ కత్తుల నరేష్ గారు హర్షం వ్యక్తం చేసారు.ఇది తెలంగాణ రాష్ట్ర వరంగల్ ప్రజలకు ప్రధాని నరేంద్ర మోదీ అందించిన కానుక అని తెలిపారు.ఇక మీదట తెలంగాణ రాష్ట్రము లో వరంగల్ జిల్లా ఎంతో అభివృద్ధి చెందానుంది అని,ప్రధాని నరేంద్ర మోదీ గారు తెలంగాణ అభివృద్ధి కోసం నిధుల వర్షం కురిపిస్తున్నారు. ఇక మీదట తెలంగాణ ప్రాంతం అభివృద్ధి లో ముందు నిలువనుంది. ఇచ్చిన హామీ నిలబెట్టుకుంటూ దీన్ని ఏర్పాటు చేస్తున్నారని, ఇంతకు ముందు నిజామాబాద్ కు సంక్రాతి కానుకగా పసుపు బోర్డు ప్రకటించడం తెలంగాణ కే గర్వకారణం అని తెలంగాణ రాష్ట్రము అభివృద్ధి చెందాలంటే ప్రధాని నరేంద్ర మోదీ కే సాధ్యం.తెలంగాణ ప్రజలు ప్రధాని కి ఎంతో రుణ పడి ఉన్నారు, ప్రతిపక్షాలు భారతీయ జనతా పార్టీ పై ప్రధాని నరేంద్ర మోదీ పై అర్ధం లేని ఆరోపణలు చేయడం వృర్థం అని ఆయన అన్నారు.

# జూలూరుపాడు మండల ప్రెస్ క్లబ్ (సీనియర్స్ టీం) ఏకగ్రీవం



**- ప్రభుత్వానికి ప్రజలకు వారధి జర్నలిస్టులు**

మార్చి 2 (నిజం చెపుతాం న్యూస్): వైరా ప్రతినిధి గోగులు వెంకటేశ్వర్లు వైరా నియోజకవర్గ పరిధిలోనిజూలూరుపాడు మండలం లోని ప్రెస్ క్లబ్ (సీనియర్స్) 16 మంది జర్నలిస్ట్ సోదరులు జూలూరుపాడు మండలంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో సమావేశమై ఒక నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షులుగా షేక్ జానీ ఉపాధ్యక్షులుగా తాంబర్ల పుల్లారావు కార్యదర్శిగా చాపలమడుగు నరసింహారావు సంయుక్త కార్యదర్శిగా ప్రవీణ్ కుమార్ కోశాధికారిగా షేక్ బుడెన్ పాషా సహాయ కార్యదర్శిగా ఉసికెల రమేష్ గౌరవాధ్యక్షులుగా సబ్బతి శివమూర్తి గౌరవ సలహాదారులుగా



పెండ్యాల విజయభాస్కర్ కొలిపాక చంద్రశేఖర్ బండి సత్యనారాయణ సభ్యులుగా గోగులు వెంకటేశ్వర్లు అన్నవరపు జస్వంత్ కాసి మల్ల సురేష్ నల్లగట్ల దిలీప్ బానోత్ సురేష్ ధరావత్ సైదా అనువారు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగింది ఈ సందర్భంగా అధ్యక్షులు షేక్ జానీ కార్యదర్శి చాపల మడుగు నరసింహారావు సంఘ సభ్యుల ఉద్దేశించి మాట్లాడుతూదేశంలో బాధ్యతాయుతమైన మరియు విధేయతతో కూడిన ప్రెస్ పాత్రికేయ మిత్రులు ఉండాలి,ప్రజాస్వామ్య సమాజానికి ప్రజల విశ్వాసానికి,పత్రికా స్వేచ్ఛకు జర్నలిజానికి విలువైన భవిష్యత్తు ఉన్నదిప్రజాస్వామ్య దేశంలో పత్రికా విలేకరులు ప్రజా సమస్యల పైన ప్రతినిత్యం ప్రభుత్వానికి ప్రజల సమస్యలను వెలికి తీసి ప్రజలకు అర్థమయ్యే రీతిలో రాసే అర్హత ఉన్న ఏకైక వ్యక్తులు పాత్రికేయ మిత్రులుప్రజాస్వామ్య దేశంలో ప్రజలకు ప్రభుత్వాలకు వారధిగా నిలిచేది పాత్రికేయ మిత్రులు వారు రాసే అక్షరాలు ఆయుధాలు కావాలి ఒకప్పుడు విలేకరులు గ్రామాల్లో ఉంటే ప్రజలకు ఆ గ్రామ నాయకులకు మేలు జరిగేదని అనేవారు ప్రస్తుతం అదే ఊరిలో జర్నలిస్టులు ఉంటే గ్రామస్తులు నాయకులు తమ బొక్కలు ఎక్కడ బయట పెడతారోనని కంగారు పడుతున్నారు విలేకరుల సమావేశం ఏర్పాటు చేయాలంటే నిర్వాహకులు భయపడే పరిస్థితి వచ్చింది కాబట్టి ప్రజాస్వామ్య సమాజానికి ప్రజలకు విశ్వాసాన్ని కలిగించే వారే పాత్రికేయులు అని అన్నారు.

# రైతులు పండించిన పంటలకు చట్టబద్ధ కొనుగోలు హామీ ప్రభుత్వాలు ఇవ్వాలి



హుజూర్ నగర్ మార్చి 2 నిజం చెపుతాం న్యూస్తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు కంబాల శ్రీనివాస్ డిమాండ్ 2/3/2025 న తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం హుజూర్నగర్ పట్టణ, మండల మహాసభలు ఆదివారా నాడు హనుమాన్ లింగయ్య భవన్లో జరిగినాయి. ముందుగా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం అరుణ పతాకాన్ని కంబాల శ్రీనివాస్ ఆవిష్కరించి మాట్లాడుతూ రైతులు పండించిన పంటలను చట్టబద్ధ హామీలు ఇవ్వాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల డిమాండ్ చేశారు. అన్ని రకాల పంటలకు ఉత్పత్తి ఖర్చుకు 50% (సి2o50) కలిపి మద్దతు ధరలను ప్రకటించాలని స్వామినాథన్ కమిషన్ సిఫారసు అమలు చేయాలని వారన్నారు. రెండు లక్షల రుణమాఫీ రైతులందరికీ పూర్తిగా రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రైతు భరోసాను పంటల సాగు ముందుగానే రైతు భరోసా రైతుల ఖాతాలో జమ చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఇంకా అనేకమంది రైతులకు 500 రూపాయలు బోనస్ అందలేదని తక్షణమే వారికి ఖాతాలో జమ చేయాలని ప్రభుత్వం డిమాండ్ చేశారు. కౌలు రైతుల రాష్ట్ర కార్యదర్శి కొప్పోజు సూర్యనారాయణ మాట్లాడుతూ కౌలు రైతుల్ని గుర్తించి అన్ని పథకాలను అమలు చేయాలని కారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతు సంఘం మాజీ నాయకులు ఎల్లావుల రాములు మాట్లాడుతూ పంటల బీమా పథకాన్ని అమలు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మహాసభకు అధ్యక్ష వర్గంగా జక్కుల రమేష్, పోనుబాటి వాసుదేవరావు వ్యవహరించారు. మహాసభకు ప్రారంభం ముందు గా అమరజీవి కామ్రేడ్ అతుల్ కుమార్ అంజన్, మరియు అమర రైతులకు ఒక్క నిమిషం పాటు మౌనం పాటించి నివాళులర్పించారు,ఈ కార్యక్రమంలో రైతు సంఘం సీనియర్ నాయకులు ఎం వెంకటేశ్వర్లు, రైతు సంఘం నాయకులు గుండు వెంకటేశ్వర్లు, ఎల్లావుల రమేష్, మామిడి నరసయ్య, కందుల వెంకటేశ్వర్లు,, మామిడి వెంకయ్య, జక్కుల శ్రీనివాస్,ఎల్లావుల ఉమా, చెన్న గాని సైదులు, జడ వెంకన్న, బత్తిని మల్లయ్య, కుడి తొట్టి స్వామి,తదితరులు పాల్గొన్నారు.

# అసంఘటిత కార్మికులకు కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలి...

**- ఎం బి నర్సారెడ్డి సిఐటియు పట్టణ కన్వీనర**

భద్రాచలం మార్చి 2 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:అసంఘటిత కార్మికులందరికీ కనీస వేతన చట్ట ప్రకారం 26వేల రూపాయలు ఇవ్వాలని సిఐటియు భద్రాచలం పట్టణ కన్వీనర్ ఎంబి నర్సారెడ్డి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఆదివారం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సిఐటియు తలపెట్టిన కరపత్ర ప్రచార క్యాంపియన్ ను పట్టణంలోని ఏరియా ఆసుపత్రిలో ప్రారంభించారు. ఈ సందర్భంగా నర్సారెడ్డి మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అమలు చేస్తూ కార్మిక వ్యతిరేక ప్రభుత్వంగా నిలిచిందని ఆరోపించారు. బ్రిటిష్ కాలం నాటి నుండి ఎన్నో వందల మంది కార్మికులు తమ ప్రాణాలను పణంగా పెట్టి సాధించుకున్న హక్కులను చట్టాలను మోది సర్కార్ కాల రాయాలని చూస్తుందని అందులో భాగంగానే



కార్మిక చట్టాల స్థానంలో కోడ్ లను తీసుకువచ్చి కార్మికులకు కనీస హక్కులను కూడా లేకుండా చేస్తుందని ఆరోపించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ బాటలోనే రాష్ట్ర ప్రభుత్వం సైతం పయనిస్తూ ఎన్నికల ముందు కార్మికుల దీక్ష శిబిరాల వద్ద అనేక హామీలు గుప్పించిన రేవంత్ సర్కార్ అధికారం చేపట్టాక వాటిని విస్మరించి కార్మికుల ఆగ్రహానికి గురవుతుందని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలపై కార్మిక సంఘాలన్నీ ఒకతాటిపై కొచ్చి ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందని మహాకవి శ్రీశ్రీ చెప్పినట్టుగా పోరాడితే పోయేది ఏమీ లేదు బానిస సంకెళ్లు తప్ప అన్న నినాదాలు ప్రతి కార్మికుడు స్మరించుకుంటూ ఉద్యమ బాట లో పయనించాలని కోరారు. ఈనెల 1వ తేదీ నుండి ఏడో తేదీ వరకు సిఐటియు ఆధ్వర్యంలో అన్ని కార్మిక కూడళ్ళ వద్ద కరపత్రం ద్వారా ప్రచార క్యాంపియన్ నిర్వహిస్తున్నామని అనంతరం పోరాటాలను రూపొందిస్తామని స్పష్టం చేశారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలను వీడి కార్మిక హక్కులను కాపాడేందుకు కృషి చేయకపోతే భవిష్యత్తులో ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ నాయకులు అప్పారి రాము అనుకోరు మధుసూదన్ రమాదేవి మమత రమేష్ జాకి వేణు తదితరులు పాల్గొన్నారు.

# ఐటీడీఏ భద్రాచలం ప్రాజెక్టు ఆఫీసర్ ఏజెన్సీ చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలి

**- సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ డిమాండ్**

భద్రాచలం మార్చి 2 ( నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం మండల సుందరయ్య నగర్ కాలనీ యందు సేవాలాల్ సేన మండల అధ్యక్షులు బోడ వీరేందర్ నాయక్ ఆధ్వర్యంలో మండల స్థాయి ముఖ్య నాయకుల సమావేశం జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ పాల్గొన్నారు వారు ఈ సమావేశానికి ఉద్దేశించి మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఏజెన్సీ చట్టాలు అమలుకు నోచుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు 1/70 యాక్టు,పీసా యాక్టు చట్టాలను నిర్వీర్యం చేస్తున్నారని అమలు చేయాల్సిన అధికారులే ఏజెన్సీ చట్టాలను తుంగలో తొక్కుతూ గిరిజన ప్రజలకు అన్యాయం చేస్తా ఉన్నారని అన్నారు ఏజెన్సీ ప్రాంతాలలో టెండర్లను గిరిజన ప్రజలకే ఇవ్వాలన్న చట్టాలు ఉన్నప్పటికీ వాటికి ఉల్లంఘన చేస్తూ గిరిజనేతురులకు కేటాయిస్తా ఉన్నారని అన్నారు భద్రాచలం ఐటిడిఏ పరిధిలో ఉన్న టెండర్లను గిరిజనేతరులకు ఎక్కువ టెండర్లు కేటాయిస్తూ గిరిజన ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో పనిచేస్తున్న అధికారుల పనితీరు గిరిజన ప్రజల ఆచారాలు సాంస్కృతి సంప్రదాయాల పట్ల ఎలాంటి అవగాహన లేదని కనీసం గిరిజన ప్రజల జీవన విధానాన్ని అర్థం చేసుకొని ఏజెన్సీ ప్రాంతాలలో గల చట్టాలకు లోబడి పని చేయాల్సిన ఉన్న అధికారులు అందుకు అనుగుణంగా పనిచేయకుండా కేవలం షెడ్యూల్ ప్రాంతాల్లో గల వనరులను అభివృద్ధి పేరిట అంటగడుతూ భద్రాద్రి జిల్లాలో ఉన్న గిరిజన ప్రజల జీవనానికి ఆటంకాలు కలిగిస్తున్నారని అన్నారు గిరిజన చట్టాలను పకడ్బందీగా అమలు చేయకుండా ఎదేచ్చగా అక్రమ నిర్మాణాలు అక్రమంగా ఇసుక గ్రావెల్ మట్టి తోలకాలను ప్రోత్సహించడానికి మాత్రమే విధులు నిర్వహిస్తున్నారని చట్టాలు అమలు చేయాలని కోరుతున్న గిరిజన నాయకులను బెదిరించడం భయభ్రాంతులకు గురి చేయడం ప్రజాస్వామ్యంలో సరైన పద్ధతి కాదని ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతంలో పనిచేస్తున్న అధికారులు కానీ ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజన రక్షణ కొరకు ప్రత్యేకంగా పనిచేస్తున్న ఐటీడీఏ పిఓ మరియు జిల్లా కలెక్టర్ సైతం ఉదాసీనంగా



వ్యవహరిస్తున్నారని అన్నారు1/70 యాక్ట్ ,పీసా చట్టాలను పకడ్బందీగా అమలు చేయకపోతే సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భద్రాచలం ఐటిడిఏ ను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి లావుడియా వెంకటేష్ నాయక్ జిల్లా అధికార ప్రతినిధి బానోతు నాగరాజు నాయక్ రమేష్ నాయక్ కిషన్ నాయక్ సీతారాం నాయక్ సురేష్ నాయక్ శేఖర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాదులో నోముల రమ్య మణికంఠల వివాహ వేడుకలు



తుంగతుర్తి మార్చి 2 నిజం చెప్తాం సూర్యాపేట పట్టణ కేంద్రానికి చెందిన ఆర్యవైశ్య ముద్దుబిడ్డ నోముల రమాదేవి అంజయ్య పెద్ద కుమారుడు నోముల రమ్య మణికంఠల వివాహం హైదరాబాదులో అంగరంగ వైభవంగా నిర్వహించారు వీరితో కుటుంబ సభ్యులు బంధుమిత్రులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బండారు వనజ రాజా బండారు సత్తెమ్మ ఓరుగంటి సుశీల ఓరిగంటి సుభాష్ ఓరిగంటి శ్రీనివాస్ బండారు శ్రీనివాస్ బండారు సుచి సుమ ఈగ వెంకన్న నాగన్న సంధ్య సుధా తదితరులు పాల్గొన్నారు

# జర్నలిస్టు రఘు మృతి బాధాకరం..

**- జర్నలిస్టు రఘు కుటుంబానికి అండగా ఉంటాం**

**- జర్నలిస్టులకు ప్రభుత్వం అండగా ఉండాలి**

**- జర్నలిస్టు రఘు చిత్రపటానికి నివాళు లర్పించిన మందకృష్ణ మాదిగ**

కోదాడ న్యూస్ ఫిబ్రవరి 02( నిజం చెపుతాం)ఎలక్ట్రానిక్ మీడియా కోదాడ నియోజకవర్గ%శీ% అధ్యక్షులు జర్నలిస్టు పడిశాల రఘు మృతి తనకు ఎంతో బాధ కలిగించిందని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్నారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన రఘు కుటుంబ సభ్యులను పరామర్శించేందుకు ఆదివారం కోదాడ పట్టణంలోని అంబేద్కర్ కాలనీలోని రఘు నివాసానికి వెళ్లి మాదిగ జర్నలిస్టు ఫోరం, ఎంఆర్పిఎస్ నాయకులు తో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. మీడియా రంగంలో సుదీర్ఘకాలం అనుభవం ఉన్న రఘు సమాజంలో మార్పునకు, జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నిరంతరం నిస్వార్థంగా పనిచేశారని ఆయన సేవలను కొనియాడారు. రఘు



కుటుంబానికి మాదిగ జర్నలిస్టు ఫోరం ఎమ్మార్పీఎస్ పక్షాన అండగా ఉండి ఆదుకుంటామని హామీ ఇచ్చారు. అదేవిధంగా ప్రభుత్వం జర్నలిస్టులకు అండగా ఉండి వారి సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి రాజు మాదిగ, ఎం జె ఎఫ్ జిల్లా నాయకులు పిడమర్తి గాంధీ, ఎంఎస్పి రాష్ట్ర నాయకులు యలమర్తి రాము మాదిగ, ఎం జె ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు చెరుకుపల్లి శ్రీకాంత్, ఎం ఎస్ పి రాష్ట్ర నాయకులు కొండపల్లి



ఆంజనేయులు, ఎం జె ఎఫ్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు చీమ శేఖర్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి సత్యరాజు, కాంపాటి శ్రీను, గంధం యాదగిరి, గంధం పాండు, బెజవాడ శ్రావణ్, రావి స్నేహలత చౌదరి, తమలపాకుల లక్ష్మీనారాయణ, వడ్డేపల్లి కోటేష్, గుడిపాటి కనకయ్య, ఏపూరి సునీల్ రత్నాకర్, మిట్ట గడుపుల మోసయ్య, మల్లెపంగు సూరి, మొలుగూరి సైదులు తదితరులు పాల్గొన్నారు.

# నిర్మల్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీగా ఎంబరి సౌమ్య ని నియమించరు



నిర్మల్ జిల్లా, బ్యూరో న్యూస్,( నిజం చెపుతాం ). అఖిల భారత కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం నిర్మల్ నియోజక వర్గ జనరల్ సెక్రటరీగా ఎంబరి సౌమ్యని నియామకం కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం పని చేస్తుందని నిర్మల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ ఎంబరి గంగాధర్ అన్నారు.

# జర్నలిస్టు రఘు మృతి బాధాకరం...

**- జర్నలిస్టు రఘు కుటుంబానికి అండగా ఉంటాం-**

**- జర్నలిస్టులకు ప్రభుత్వం అండగా ఉండాలి-**

**- జర్నలిస్టు రఘు చిత్రపటానికి నివాళు లర్పించిన మందకృష్ణ మాదిగ-**

కోదాడ, మార్చి 02(నిజం చెపుతాం)ఎలక్ట్రానిక్ మీడియా కోదాడ నియోజకవర్గ అధ్యక్షులు జర్నలిస్టు పడిశాల రఘు మృతి తనకు ఎంతో బాధ కలిగించిందని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్నారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన రఘు కుటుంబ సభ్యులను పరామర్శించేందుకు ఆదివారం కోదాడ పట్టణం అంబేద్కర్ కాలనీలోని రఘు నివాసానికి వెళ్లి మాదిగ జర్నలిస్టు ఫోరం, ఎంఆర్పిఎస్ నాయకులు తో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. మీడియా రంగంలో సుదీర్ఘకాలం అనుభవం ఉన్న రఘు సమాజంలో మార్పునకు, జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నిరంతరం నిస్వార్థంగా పనిచేశారని ఆయన సేవలను కొనియాడారు. రఘు కుటుంబానికి మాదిగ జర్నలిస్టు ఫోరం ఎమ్మార్పీఎస్ పక్షాన అండగా ఉండి ఆదుకుంటామని హామీ ఇచ్చారు. అదేవిధంగా ప్రభుత్వం జర్నలిస్టులకు అండగా ఉండి వారి సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి రాజు మాదిగ, ఎం జె ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పిడమర్తి గాంధీ, ఎంఎస్పి రాష్ట్ర నాయకులు యలమర్తి రాము మాదిగ, ఎం జె ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు చెరుకుపల్లి శ్రీకాంత్, ఎం ఎస్ పి రాష్ట్ర నాయకులు కొండపల్లి ఆంజనేయులు, ఎం జె ఎఫ్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు చీమ శేఖర్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి సత్యరాజు, కాంపాటి శ్రీను, గంధం యాదగిరి, గంధం పాండు, బెజవాడ శ్రావణ్, రావి స్నేహలత చౌదరి, తమలపాకుల లక్ష్మీనారాయణ,



వడ్డేపల్లి కోటేష్, గుడిపాటి కనకయ్య, ఏపూరి సునీల్ రత్నాకర్, మిట్ట గడుపుల మోసయ్య, మల్లెపంగు సూరి, మొలుగూరి సైదులు తదితరులు పాల్గొన్నారు.

# భీమన్న జాతరలో పాల్గొన్న బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి ఆడే గజేందర్



**- భీమన్న ఆలయం ముందర భక్తులకు సౌకర్యార్థం 4 లక్షల (%హాణఖీ%) నిధులతో షేడ్ నిర్మించిన ఆడే గజేందర్.**

బోథ్ నియోజకవర్గ ప్రతినిధి ( నిజం న్యూస్ ) మార్చ్ 2 : బోథ్ మండలంలోని నారాయణపూర్ లో భీమన్న జాతర ఘనంగా నిర్వహించారు ఈ జాతరలో భక్తులతో కలసి ఆడే గజేందర్ గారు ప్రత్యేక పూజలు నిర్వహించారు భీమన్న ఆలయం ముందర భక్తులకు సౌకర్యార్థం 4 లక్షల (%హాణఖీ%) నిధులతో షేడ్ నిర్మించిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి ఆడే గజేందర్ కు కమిటీ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ సన్మానించారు ఈ కార్యక్రమంలో బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగా రెడ్డి మాజీ చైర్మన్ రాజు మాజీ ఎంపిటిసి కుర్మే మహేందర్ నాయకులు యల్ల ఇంద్రసేన్ రెడ్డి రమణ రెడ్డి దామెర్ల భోజ రెడ్డి జక్క భోజా రెడ్డి భీమన్న కమిటీ సభ్యులు అగ్గు కిట్టుడు ఆగ్గు స్వామి సునీల్ రెడ్డి బోథ్ నియోజకవర్గ యూత్ అద్యక్షుడు బద్దం పోతా రెడ్డి మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# హాల్ టికెట్ పేరిట దోపిడీ - ప్రైవేట్ కళాశాలల అక్రమాలపై కఠిన చర్యలు తీసుకోవాలని పిడిఎస్యు డిమాండ్

**- ప్రైవేట్ కళాశాలల అక్రమ అడ్మిషన్ల పై దర్యాప్తు జరిపి కఠిన చర్యలు తీసుకోవాలి.**

**- హాల్ టికెట్ కోసం డబ్బులు వసూలు చేయడం పూర్తిగా నిలిపివేయాలి.**

**- ఇప్పటికే హాల్ టికెట్ కోసం ఫీజు కట్టిన విద్యార్థులకు ఆ డబ్బులు తిరిగి ఇవ్వాలి.**

**- ప్రభుత్వం విద్యార్థుల కోసం ప్రత్యేక హెల్ప్ లైన్ ఏర్పాటు చేయాలి.**

**- అక్రమాలకు పాల్పడిన కళాశాలల అనుమతులను రద్దు చేయాలి.**

**- డీఐఈఓ వెంటనే రంగంలోకి దిగి కళాశాలలపై తనిఖీలు చేపట్టాలి.**

**- పి డి ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి జె.గణేష్ డిమాండ్.**

ఇల్లందు మార్చ్ 2 నిజం చెపుతాం న్యూస్ హాల్ టికెట్ విద్యార్థుల దగ్గర దోపిడి కి పాల్పడుతున్న కళాశాలలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని పి డి ఎస్ యు ఆధ్వర్యంలో ఇల్లందు %×ఖీఖ% కార్యాలయంలోకార్యాలయంలో సమావేశం నిర్వహించడం ఈ సందర్భంగా పి డి ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి గణేష్ మాట్లాడుతూ... విద్యార్థుల భవిష్యత్తును తాకట్టుపెట్టేలా కొన్ని ప్రైవేట్ కళాశాలలు వ్యవహరిస్తున్న తీరు భయానకంగా మారుతోంది. ముఖ్యంగా పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులను లక్ష్యంగా చేసుకుని, ఉచిత విద్య పేరుతో మోసపూరిత వ్యూహాలు రచిస్తున్న కళాశాల యాజమాన్యాలు, పరీక్ష సమయం వచ్చినప్పుడు అక్రమంగా డబ్బులు వసూలు చేస్తూ, విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నాయని పి డి ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి జె.గణేష్ మండిపడ్డారు.

### "ఫ్రీ ఎడ్యుకేషన్" పేరుతో విద్యార్థులను మోసం...

పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థుల వద్దకు ప్రైవేట్ కళాశాల ప్రతినిధులు వెళ్లి, "ప్రభుత్వ పాఠశాలల తరహాలో ఉచిత విద్య" అందిస్తామని ఆశ చూపిస్తూ, వారి ఆధార్ కార్డు, ఫోన్ నంబర్, ఓటీపీ తీసుకుని అడ్మిషన్లు నమోదుచేసుకుంటున్నారు. ఈ ప్రక్రియ ద్వారా, ప్రభుత్వ రీయింబర్స్‌మెంట్ పొందేందుకు కళాశాలలు మార్గం సుగమం చేసుకుంటున్నాయి. అయితే, అసలు ఆట మొదలయ్యేది పరీక్ష సమయం దగ్గరపడిన తర్వాతే. అప్పటివరకు ఉచిత విద్య ఇచ్చినట్లు నటించిన కళాశాల యాజమాన్యాలు, పరీక్ష సమయానికి హాల్ టికెట్ ఫీజు చెల్లించాలని ఒత్తిడి మొదలు పెడతాయి. "మీరు ఫీజు కట్టకపోతే హాల్ టికెట్ రాదు", "ఫీజు కడితేనే మీకు హాల్ టికెట్ అందజేస్తాం" అంటూ బెదిరింపులకు దిగుతాయి. దీనివల్ల పేద విద్యార్థులు తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారని పి డి ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి జె.గణేష్ ఆవేదన వ్యక్తం చేశారు.

### హాల్ టికెట్ పేరిట అక్రమ దోపిడీ - విద్యార్థుల హక్కులకు ముప్పు...

ఈ అక్రమాలను ఖండించిన పి డి ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి జె.గణేష్ "విద్యార్థుల హక్కులను కాలరాస్తూ ప్రైవేట్ కళాశాల యజమానులు అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్న తీరు తీవ్రంగా ఖండించదగినది. విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేసే విధంగా వ్యవహరిస్తున్న ఈ దోపిడీని తక్షణమే అరికట్టాలి" అని డిమాండ్ చేశారు.ప్రైవేట్ కళాశాలల అక్రమాలపై తక్షణమే ప్రభుత్వం, విద్యాశాఖ అధికారులు జోక్యం చేసుకోవాలని, లేకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని, విద్యా శాఖ కార్యాలయాల ముట్టడి సహా తీవ్ర ఆందోళనలు నిర్వహిస్తామని పి డి ఎస్ యు జిల్లా



ప్రధాన కార్యదర్శి జె.గణేష్ హెచ్చరించారు.ప్రభుత్వం తక్షణమే స్పందించకపోతే, జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున విద్యార్థుల తో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని పి డి ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి జె.గణేష్ హెచ్చరించారు.

### విద్యార్థుల భవిష్యత్తు కోసం -- ప్రభుత్వమే ముందుకు రావాలి!..

ప్రభుత్వం ఈ అంశాన్ని తక్షణమే ప్రాధాన్యతగా తీసుకుని, ప్రైవేట్ కళాశాలల అక్రమాలను అరికట్టేందుకు కఠిన చట్టాలను అమలు చేయాలి. విద్య అనేది లాభాల కోసం చేయాల్సిన వ్యాపారం కాదు, ఇది ప్రాథమిక హక్కు! విద్యార్థుల హక్కులను కాపాడే బాధ్యత ప్రభుత్వంపై ఉందని పి డి ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి జె.గణేష్ అన్నారు. తక్షణమే విద్యార్థుల దగ్గర తీసుకున్న డబ్బులను విద్యార్థులకు ఇప్పించాలి డిమాండ్ చేశారు. విద్యార్థులకు ఎటువంటి భయభ్రాంతులకు గురి చేయొద్దని డిమాండ్ చేశారు. ఎగ్జామ్ సెంటర్లో విద్యార్థులకు మౌలిక సదుపాయాలను కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో. ఏ.సాయి. %+%. సంజీవ్. %ఎ% సాయి. సంతోష్. %దీ% కిరణ్ తదితరులు పాల్గొన్నారు

# నేడు ప్రభుత్వ జూనియర్ కళాశాల మొదటి అంతస్తు స్లాబ్ నిర్మాణం





**- ప్రతి విద్యార్థి తరఫున ఎమ్మెల్యే శంకర్ కు ప్రత్యేక అభినందనలు తెలియజేసిన- ప్రిన్సిపల్ సర్వేశ్వర్ రెడ్డి**

షాద్ నగర్ నిజం చెపుతాంమార్చ్ 2 ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవన నిర్మాణంలో భాగంగా ఆదివారం ఉదయం 8:30 గంటలకు మొదటి స్లాబ్ నిర్మాణ పనులు చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు అలాగే స్లాబ్ నిర్మాణంలో భాగంగా షాద్నగర్ జర్నలిస్టు మిత్రులను ప్రత్యేకంగా ఆహ్వానించి పూజా కార్యక్రమంలో భాగస్వామ్యం చేశారు. నిన్న ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో జరిగిన మీడియా సమావేశంలో జర్నలిస్టు మిత్రులను ప్రత్యేకంగా ఆహ్వానించారు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఈ కార్యక్రమంలో నియోజకవర్గ లోని ప్రతి మండలం నుంచి ప్రాతినిధ్యం వహించేలా ప్రతి ఒక్కరిని భాగస్వామ్యం చేశారు. కళాశాలలో చదివిన పూర్వ విద్యార్థులను కూడా ఈ స్లాబ్ నిర్మాణ పూజా కార్యక్రమంలో భాగం పంచుకున్నారు. ఇంత పెద్ద మహాకార్యాన్ని దాతల సహాయంతో నిర్మించడం మామూలు విషయం కాదు. ఇలాంటి ఓ మహాకార్యానికి శ్రీకారం చుట్టడం కొందరి వల్లనే అవుతుందని విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తూ వచ్చే విద్యా సంవత్సరం లో కళాశాల భవనాన్ని పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలనే సంకల్పంతో ముందుకు పోతున్న అపర భగీరథుడు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు కళాశాల విద్యార్థుల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సర్వేశ్వర్ రెడ్డి ఈ కార్యక్రమంలో వీర్లపల్లి శంకర మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరి సహాయ సహకారాల ద్వారా దాదాపు 22వేల ఎస్ ఎఫ్ టి తో ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్మాణం చేపట్టడం జరిగిందని. ఈ నిర్మాణానికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి తన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే మాకు అన్ని విధాల సహకరిస్తున్న జర్నలిస్టు మిత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్న పార్టీ కార్యకర్తలకు అభిమానులకు అలాగే విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసే కళాశాల నిర్మాణానికి దాతలు ముందుకు రావాలని ఇందులో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు.

# మొక్కజొన్నలో రారాజు "సిపి 333"





**- అధిక దిగుబడి వస్తుందన్న రైతులు.**

**- రాచాపూర్ లో మొక్కజొన్న అధిక దిగుబడి అవగాహన కార్యక్రమం.**

నిర్మల్ జిల్లా డివిజన్ ప్రతినిధి1,(నిజం చెపుతాం)లక్ష్మణ చందా మండలంలోని రాచాపూర్ గ్రామంలో సిపి మొక్కజొన్న యొక్క అవగాహన కార్యక్రమం గ్రామ రైతు బన్నబోయిన లింగయ్య మొక్కజొన్న తోటలో చేయడం ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఇందులో భాగంగా అధిక దిగుబడి రకాలైన సిపి 333 రకం వలన ఎక్కువ దిగుబడి పొందుతున్నారని, ఈ రకమైన సీడులో వ్యాధులు తట్టుకునే సామర్థ్యం ఎక్కువని వారు తెలిపారు.ఈ అవగాహన కార్యక్రమనికి రైతులు ఎక్కువగా పాల్గొనడం జరిగింది అనంతరం తోట యజమాని బన్నెబోయిన లింగయ్యని శాలువా మెమెంటో తో సత్కరించి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బన్నెబోయిన నారాయణ, పోసులు, పోషెట్టి ,బన్నెబోయిన శ్రీకాంత్, మజ్జిగ చిన్నయ్య,శేఖర్,ప్రవీణ్,మధు కృష్ణా, ముత్యం , రైతులు మరియు కంపెనీ వారు ప్రశాంత్ పాల్గొన్నారు.

# రఘునాథ్ నగర్ లో పర్యటించిన లిఅంబర్ పెట్ కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్



అంబర్పేట్: మార్చ్ 02( నిజం చెపుతాం )ఈ సందర్భంగా కార్పొరేటర్ స్థానిక బస్తి ప్రజలతో కలిసి స్థానికంగా నూతన సీసీ రోడ్డు పనులను ప్ రి శీ లి ం చ్ డ్ ం జరిగింది,మరియు సివరేజి సమస్యని పరిశీలించి వెంటనే సంబంధిత సిబ్బందికి తెలియజేసి సివరేజీ సమస్య ఉత్పన్నం కాకుండా ఎప్పటికప్పుడు క్లీన్ చెయ్యాలని తెలియజేశారు, అలాగే సంబంధిత సిబ్బందితో మాట్లాడుతూ రోడ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని స్థానిక బస్తీ ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్ దుర్గ,లైన్మెన్ నరసింహ,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పల్లె రాజు,నాని,వర్ధన్ ,శివ,సాయి రహీం,బాబా,సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# నర్సాపూర్ ఎక్స్ రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మారణం



నిర్మల్ జిల్లా డివిజన్ రిపోర్టర్, మార్చి 2(నిజం చెపుతాం ) లక్ష్మణ చందా మండలంలోని నర్సాపూర్ ఎక్స్ రోడ్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మారణం పాలయ్యాడు. ఎస్సై సుమలత తెలిపిన వివరాల ప్రకారం పసుపు లోడ్ తో నిర్మల్ వైపు వెళు న్న బొలెరో వాహనం అదుపుతప్పి తప్పు దోవలో అతివేగంగా వచ్చి బైక్ పై వెళ్తున్న నర్సాపూర్ డబ్ల్యూ గ్రామానికి చెందిన చెలిమిల రాజు తండ్రి ముత్తన్న, వయసు 35 సంవత్సరాలు బలంగా ఢీకొట్టగా చెలిమెల రాజు అక్కడికక్కడే మృతి చెందాడు. బొలెరో డ్రైవర్, క్లీనర్ పరారిలో ఉన్నారు. మృతుని భార్య వరలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సుమలత తెలిపారు. వీరి వెంట పోలీస్ సిబ్బంది అశోక్, దిలీప్ గౌడ్ తదితరులు ఉన్నారు.


# ఎస్సీ సెల్ మాడ్గుల గ్రామ కమిటీ అధ్యక్షునిగా పులికంటి సైదులు



మాడ్గుల మార్చి 02 (నిజం చెపుతాం):మాడ్గుల గ్రామానికి చెందిన పులి కంటి సైదులు కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ గ్రామ అధ్యక్షుడిగా నియమితులైనట్లు రేవంత్ మిత్రమండలి అధ్యక్షుడు జింకల భాస్కర్ చెప్పారు.ఈ మేరకు మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు స్వామి బిక్కయ్య నూతనంగా నియమితులైన గ్రామ కమిటీ అధ్యక్షుడు పులికంటి సైదులకు నియమాపక పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో బి వెంకటయ్య,ఏ శివ,ఏ విష్ణు,పి మహేష్,ఇ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# బోరు మోటర్ విద్యుత్ కేబుల్ చోరీ

**- ఆందోళన చెందుతున్న రైతులు**



కేశంపేట మార్చి 02(నిజం చెవ్రుతాం)కేశంపేట మండల పరిధిలోని లేమామిడి గ్రామ శివారులో గోగు జగత్ రెడ్డి పొలం వద్ద బోరు మోటారుకు ఏర్పాటుచేసిన 20 మీటర్ల కేబుల్ వైర్, బర్కం రామచంద్రయ్య, పొలం వద్ద బోర్ మోటార్ కు 60 మీటర్లు కేబుల్ వైర్, సపాయిఅంజయ్య, పొలం వద్దబోరు మోటర్ కు 20 మీటర్లు కేబుల్ వైర్, గాంధీ శంకర్ పల్లి శారదమ్మ పొలం వద్ద 15 మీటర్ల కేబుల్ వైర్, మొత్తం 115 మీటర్ల కేబుల్ వైర్, దుండగులు చోరీ చేశారు. దీని విలువ 15 వేల రూపాయలు ఉంటుందని రైతులు. గతంలో కూడా గోగు జగత్ రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో స్టార్టర్ డబ్బా కేబుల్ వైర్ దుండగులు ఎత్తుకెళ్లారని స్థానిక పోలీస్ స్టేషన్ లో జగత్ రెడ్డి, ఫిర్యాదు చేసి అన్నట్టు తెలిపారు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేస్తామని నిజం చెపుతాం న్యూస్ తో ప్రకటనలు తెలిపారు.

# పేదల సంక్షేమాన్ని మర్చిన కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు

**సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందుకూరి జగన్...**



మాడ్గుల మార్చి 02 (నిజం చెపుతాం): పేదల సంక్షేమాన్ని మర్చి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఒకరిపై ఒకరు విమర్శించుకోవడం తప్ప అభివృద్ధిపై సోయి లేదని సిపిఎం రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యుడు కందుకూరు జగన్ ఆరోపించారు. ఈ సందర్భంగా మాడ్గుల మండలంలోని పాత బ్రాహ్మణపల్లి గ్రామంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పేదలకు అందజేస్తున్న సంక్షేమ పథకాలపై ఇంటింటి సర్వే నిర్వహించినట్లు ఆయన చెప్పారు.వారు నిర్వహించిన ఇంటింటి సర్వేలో కేంద్ర ప్రభుత్వ 11 సంవత్సరాల పాలనలో ఏ ఒక్క పేద కుటుంబానికి వారు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకం అందలేదని ఆయన దుయ్యబట్టారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి 15 నెలల పాలనలో సంక్షేమ పథకాలు ప్రచారానికి తప్ప అమలుకు నోచుకోలేదని ఆయన ఎద్దేవ చేశారు.ఇప్పటికైనా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నాయకులు ఒకరిపై ఒకరు విమర్శలు మానుకొని పేదల సంక్షేమానికి పాటు పాడాలని ఆయన కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపి మాడ్గుల మండల కమిటీ సభ్యులు గోరోటి నరసింహులు,బ్రాహ్మణపల్లి మాజీ ఉపసర్పంచ్ జేల్ల అచ్చయ్య,రైతు సంఘం నాయకులు జేల్ల వెంకటయ్య,వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు చంద్రయ్య,డివైఎఫ్ఐ నాయకులు పందుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వెల

సంగా రెడ్డి నారాయణ ఖేడ్ ప్రతి నిది తుక్కారెడ్డి మార్చి 02 (నిజం చెపుతాం ) నారాయణ ఖేడ్ పట్టణములోని వివేకానంద ఉన్నత పాఠాశాలలో విద్యార్థులు స్వయంపరిపాలన దినోత్సవాన్ని ఘణంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్గా బొజ్జ వైష్ణవి. విద్యాశాఖ మంత్రిగా శృతి. డి ఈ ఓ గా సానియా. డిప్యూటీ డి ఈ ఓ గా వడ్ల హరిత. ఎం ఈ ఓ గా శ్రీనిధి. ప్రధానోపధ్యాయులుగా సలోని పాటిల్. మరియు తరగతి ఉపధ్యాయులుగా విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారని కారాస్పాండెంట్ స్వప్న సతీష్ సెట్కార్ ప్రధానోపాధ్యాయులు సతీష్ కులకర్ణి తెలిపారు.

# మాజీ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాద రావు జయంతి వేడుకల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్



జగిత్యాల, మార్చి 2 (నిజం చెపుతాం) జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆదివారం మాజీ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాద రావు గారి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ శ్రీపాద రావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.కలెక్టర్ మాట్లాడుతూ, దుద్దిల్ల శ్రీపాద రావు ప్రజలకు సేవ చేస్తూ రాజకీయ జీవితంలో అపారమైన కీర్తి పొందారని అన్నారు. రాష్ట్ర అసెంబ్లీలో స్పీకర్గా సమర్థంగా బాధ్యతలు నిర్వర్తించి ప్రజాస్వామ్య విలువలను కాపాడిన గొప్ప నాయకుడిగా ఆయన గుర్తింపు పొందారని తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ బి ఎస్ లత మరియు జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, పాల్గొని శ్రీపాద రావు సేవలను స్మరించుకున్నారు.

# జాతీయ బీమా ఎంప్లాయిస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అభి సాయి దత్త ట్రస్ట్‌కి కూలర్ల పంపిణీ







మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ మార్చ్ 1 ( నిజం చెబుతాం )భారతదేశంలోని ప్రముఖ ప్రభుత్వ రంగ బీమా కంపెనీలలో ఒకటైన నేషనల్ ఇన్సూరెన్స్ కంపెనీ తన వ్యవస్థాపక దినోత్సవాన్ని మార్చి 1, 2025న జరుపుకుంటోంది. ఈ వేడుకల్లో భాగంగా, వృద్ధ తల్లిదండ్రులు అనాథ పిల్లలకు మద్దతు ఇవ్వడానికి కంపెనీ అనేక ఛారిటీ కార్యక్రమాలను నిర్వహిస్తోంది. అందులో భాగంగా శనివారం హైదరాబాద్ మల్కాజిగిరి జిల్లా పరిధిలోని ఉప్పల్లో అభిసాయి దత్త అనాథ పిల్లల ట్రస్టులో మధ్యాహ్నం 1:00 గంటలకు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అభి దత్త సాయి చారిటీ అనాథ విద్యార్థులక జాతీయ బీమా ఎంప్లాయిస్ ట్రస్ట్ ద్వారా రెండు క్రాంప్టన్ కూలర్లను డొనేట్ చేయడం జరిగింది, ఈ సందర్భంగా కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ %ఎ%ఈ ఛారిటీ కార్యక్రమాలు జాతీయ బీమా కంపెనీ సమాజానికి తిరిగి ఇవ్వడం అవసరమైన చోట వ్యాప్తి చేయడం పట్ల నిబద్ధతను ప్రతిబింబిస్తాయి, మా విజయం మా వ్యాపార పనితీరు ద్వారా మాత్రమే కాకుండా, సమాజంపై మాకు ఉన్న సానుకూల ప్రభావం ద్వారా మా సంస్థపై ఉంటుందని మేము విశ్వసిస్తున్నాము. అభిసాయి దత్త ట్రస్టులో జాతీయ బీమా కంపెనీ "ఈ ఛారిటీ కార్యక్రమాలతో మా ఫౌండేషన్ దేను జరుపుకోవడం మాకు గర్వకారణం అవసరంలో ఉన్నవారి జీవితాల్లో అర్థవంతమైన మార్పు తీసుకురావాలని ఎదురుచూస్తున్నాము అని అన్నారు, ఈ గొప్ప లక్ష్యానికి వారి సమిష్టి అంకితభావానికి సాయి దత్త ట్రస్ట్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రసాద్ జాతీయ బీమా ఎంప్లాయిస్ ట్రస్ట్ కి ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో గీతాంజలి కన్నా రీజినల్ మేనేజర్, బి కృష్ణ ప్రసాద్ కె సుజాత మేనేజర్ పరుశురాం ఏ యం సంఘమిత్ర ఏఎం జాతీయ బీమా కంపెనీ ట్రస్ట్ సభ్యులు హాజరయ్యారు.

# జనం సమస్యలే కాదు సంక్షేమంలోనూ ముందుంటారు





**- కాప్రా ప్రెస్ క్లబ్ అభినందించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ మార్చ్ 2 ( నిజం చెబుతాం )ప్రజా సమస్యలు వెలుగులోకి తీసుకొస్తూ పరిష్కారం మార్గం చూస్పిస్తున్న కాప్రా ప్రెస్ క్లబ్ జర్నలిస్టులు వారి కుటుంబాల సంక్షేమంలోనూ ముందున్నారని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. కాప్రా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్యశిభిరాన్ని ఆయన స్థానిక ఏఎస్ రావు నగర్ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు, సింగిరెడ్డి దన్ పాల్ రెడ్డి, సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి లతో కలిసి ప్రారంభించారు. జన చైతన్య కార్యక్రమాలతో పాటు జర్నలిస్టుల కుటుంబాలు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం గ్రేటర్ హైదరాబాద్ లోనే ఆదర్శంగా ఉందని పేర్కొన్నారు. తన వంతుగా ప్రెస్ క్లబ్ అభివృద్ధికి కృషి చేస్తానని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో కుషాయిగూడ సబ్ ఇన్స్పెక్టర్ రాములు, చర్లపల్లి కాలనీల సమాఖ్య సిసిఎస్ అధ్యక్షులు ఎం పల్లి పద్మారెడ్డి, నాయకులు కాసం మైపాల్ రెడ్డి, బొజ్జ రాఘవరెడ్డి, ప్రొఫెసర్ డాక్టర్ కుమారస్వామి,రహీం కొండూరి మురళి పంతులు ఏనుగు సీతారాంరెడ్డి,గగన్, గంప కృష్ణ, మొగిలి రాఘవరెడ్డి కాప్రా ప్రెస్ క్లబ్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ డివిజన్ కు భారీగా నిధులు రూ.99లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం

**- కాలనీల వాసులకు ప్రొసీడింగ్స్ అందచేసిన మందుముల పరమేశ్వర్ రెడ్డి,**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మార్చ్ 2 (నిజం చెబుతాం)ఉప్పల్ డివిజన్ కు మరో సారి భారీగా నిధులను రాబట్టినట్టుగా ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.జీహెచ్ఎంసీ లోనే ఉప్పల్ డివిజన్ ను ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్టుగా చెప్పారు.ఉప్పల్ డివిజన్ లోని రామంతాపూర్ టీవీ కాలనీ, శ్రీరమణపురం కాలనీలో సీసీ రోడ్డు లేకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి.శ్రీరమణపురం ,టీవీకాలనీలలో సీసీ రోడ్ల మరామ్మతులకు రూ. 99లక్షలనిధులు మంజూరు చేయించి రెండు కాలనీ ల అసోసియేషన్ ప్రతినిధులకు నిధుల మంజూరు పత్రాలను పరమేశ్వర్ రెడ్డి ఆయా కాలనీవాసులకు అంద చేశారు.కార్యక్రమంలో టీవీ కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు సత్తి రెడ్డి, శ్రీరమణపురం అధ్యక్షులు యాదగిరి లూకాస్ ,రాఘవేందర్,భవాని రఘువీర్ ఇందుమతి ,కవిత ,కె న్ చారి ,ఉమా మహేశ్వర్ రావు ,సంతోష్ ,లుద్ రెడ్డి పాండు ,అదంకి యాదగిరి ,పూస శ్రీనివాస్ రాజు ,సాయి బాబా ,ఏ శ్రీనివాస్ ,లింగ స్వామి యాదవ్ పాల్గొన్నారు

# డా. తాటికొండ రాజయ్య జన్మదిన వేడుకలు



జనగాం జిల్లా లింగాల ఘన్పూర్ మార్చ్ 2 ( నిజాం చెపుతామ్): నెల్లుట్ల గ్రామ శాఖ అధ్యక్షులు నల్ల రాహుల్ ఆధ్వర్యంలో తెలంగాణ తొలి ఉప ముఖ్యమంత్రివర్యులు మాజీ శాసనసభ్యులు స్టేషన్ఘన్పూర్ ఇన్చార్జ్ డాక్టర్ తాటికొండ రాజయ్య జన్మదిన సందర్భంగా ఘనంగా కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జన్నతుల సుధీర్ రెడ్డి ,నల్ల మైసయ్య ,వంగ సతీష్ లింగమూర్తి గారు,కోయడ భాస్కర్ ,రావుల మల్లికార్జున్ మాజీ వార్డ్ సభ్యులు జగ్గం అశోక్ ,నర్సింగ శ్రీను ,మండల సంయుక్త కార్యదర్శి నల్ల కుమార్ ,ఎండి రియాజ్ గారు,నెల్లుట్ల యూత్ అధ్యక్షులు గొంగల్ల రాజు ,మండల సోషల్ మీడియా నల్ల విజయ్ ,నల్ల సుధీర్ ,ఎదునూరి నరేష్ నల్ల విల్సన్ ,నల్ల నరసయ్య ,చిటూరి అమృత్ ,నల్ల కమలాకర్ ,పింటు ,కర్ణాకర్ కొయ్యడు శివ ,సాయి ,తదితరులు పాలుగోన్నారు

# ఐస్ క్రీమ్ పార్లర్ నీ ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మార్చి 2 (నిజం చెబుతాం) డాక్టర్ ఏ ఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని కమలా నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన ఐస్ క్రీమ్ పార్లర్ నీ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, ఈ సందర్భగా నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు వ్యాపార రంగంలో రాణించాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ శిరీష సోమ శేఖర్ రెడ్డి గారు, టీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు,డివిజన్ మాజీ అధ్యక్షుడు కాసం మహిపాల్ రెడ్డి, మాజీ డివిజన్ ప్రధాన కార్యదర్శి కుమార స్వామి తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయమే- దేవాలయము ...

**- గ్రంథాలయం ప్రారంభోత్సవానికి ఆహ్వానం**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మార్చ్ 2 (నిజం చెబుతాం)3-03-2025 సోమవారం ఉదయం 10 గంటలకు హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ ప్రత్యేక కృషితో హబ్సిగూడ వీధి నెంబర్ 8 గాంధీ గిరిజన బస్తి కమ్యూనిటీ హాల్ లో గ్రంథాలయం ప్రారంభోత్సవం నకు ముఖ్యఅతిథిగా మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, హబ్సిగూడ కార్పొరేటర్ కక్కిరేణి చైతన్య హరీష్ పాల్గొంటారు, కావున అందరు పెద్ద ఎత్తున పాల్గొనవలసిందిగా కానావత్ రాజు తెలియజేశారు,

# ఉప్పల్ మినీ శిల్పారామంలో అలరించిన కూచిపూడి నృత్యం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ మార్చి 2 (నిజం చెబుతాం)ఉప్పల్ మినీ శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆదివారం శ్రీ కృతి కూచిపూడి డాన్స్ అకాడమీ గురువు లలిత దేవి శిష్య బృందం చే కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది . బ్రహ్మాంజలి, దశావతార శబ్దం, కొలువైతివారంగా సాయి, దేవా దేవా భజే, తీరు తీరు జవరాల, చంద్ర చూడ, జాలరులు కురియగా, వక్రతుండ మహాకాయ, జంజాత శబ్దం, అయిగిరి నందిని, గణేష్ స్తుతి, ఒకపరి కొకపరి, స్వరం, మొదలైన అంశాలను విద్య, కౌశిక, నీలిమ, రుత్విక, ప్రణీత, యశ్విత , చైత్ర, నిహారిక, తనుశ్రీ, తన్వి శ్రీ, రేష్మ, జశ్విత, అక్షయ మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

# పోలీసు ఉద్యోగం బాధ్యతాయుతమైన హెూదా




**- ఉప్పల్ ఎస్సై ఎడ్ల నరేందర్ ను సన్మానించిన పోలీసు అధికారులు,**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ మార్చి 2 (నిజం చెబుతాం) పోలీసు ఉద్యోగం భావోద్వేగం తో కూడిన బాధ్యతా యుతమైన హెూదా అని మల్కాజ్గిరి అడిషనల్ డీసీపీ వెంకటరమణ అన్నారు. పదవి విరమణ అభినందన సభలో మాట్లాడుతూ, ఉప్పల్ ఎస్సైగా పదవి విరమణ అవుతున్న ఎడ్ల నరేందర్ దంపతులను పుష్పగుచ్ఛం ఇచ్చి పూలమాలలతో శాలువాతో సన్మానం చేశారు, 30వ సంవత్సరాలుగా సుదీర్ఘ సేవలు అందించి అధికారుల తోటి ఉద్యోగుల మన్నలను పొందిన ఎడ్ల నరేందర్ చేసిన సేవలు మరిచిపోలేనివని ఎలాంటి సమస్యలైనా అతనికి చెప్తే ఆ సమస్యను తీర్చేవాడని అన్నారు, మల్కాజ్గిరి ఏసీపీ మాట్లాడుతూ పదవికి విరామం పొందిన తర్వాత కుటుంబంతో సంతోషంగా తీర్థ, పర్యటక యాత్రలు చేయడంతో పాటు సేవకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన సూచించారు. తన సర్వీస్ లో చేసిన సేవలు ఆదర్శనీయమన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ వెంకటరమణ మల్కాజ్గిరి ఏసిపి చక్రపాణి ఉప్పల్ ఎస్ హెచ్ ఓ ఎలక్షన్ రెడ్డి, క్రైమ్ సిఐ రామలింగారెడ్డి, ఇంటెలిజెన్స్ సీఐ రవి ఎస్ బి సి ఐ రవికుమార్,ఎస్సైలు కోటేశ్వరరావు చిరంజీవి మాధవరెడ్డి మధు ఉప్పల్ పోలీసు సిబ్బంది, మహిళా పోలీసు సిబ్బంది బంధుమిత్రులు సన్నిహితులు పాల్గొన్నారు